జలహారతితో.. జీవం

- తొలివిడతలో కుడి కాల్వకు గోదావరి
- ఏడాదిన్నరకల్లా పూర్తికి ప్రభుత్వం ప్రణాళిక
- భూసేకరణకు ఆదేశాలు.. రెవెన్యూశాఖ ఏర్పాట్లు
- వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టిన గ్రహణం వీడింది

గోదావరి గలగలలు.. కృష్ణమ్మ పరుగులతో అనుసంధానం. జలహారతితో నాగార్జునసాగర్ ఆయకట్టుకు జీవం. నదుల అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడంతో రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలల ప్రాజెక్టుగా గోదావరి-పెన్నా నదుల అనుసంధానం నిలిచింది. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టు నిలిచిపోగా కూటమి ప్రభుత్వంలో మళ్లీ పట్టాలెక్కించింది. జలహారతి పేరుతో తొలివిడతలో గోదావరి - కృష్ణా నదులను అనుసంధానం చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక రూపొందించారు. నదుల అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. జలహారతి.. నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు జీవం పోయనున్నది. సాగు నీటి కరువు లేని ప్రాంతంగా ఆయకట్టు అవతరించనున్నదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జలహారతితో పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని ఆయకట్టుకు మహర్దశ పట్టనున్నది.

ధరణికోట వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణ సామగ్రి



పథకం కోసం తరలించిన పైపులు



2018లో చంద్రబాబు ఆవిష్కరించిన శంకుస్థాపన శిలాఫలకం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నదుల అనుసంధానానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. విడతల వారీగా నదుల అనుసంధానం పూర్తి చేయాలని నిర్ణయించింది. దీనికి జలహారతి అని నామకరణం చేసింది. జలహారతితో గోదావరి జలాలను కృష్ణా నదికి తరలించనున్నారు. తొలివిడత సాగర్ కుడి కాల్వకు గోదావరి జలాలను తరలిస్తారు. జలహారతి తొలి ప్రయోజనం నాగార్జున సాగర్ జవహర్ కుడి కాల్వ ఆయకట్టు రైతులు పొందనున్నారు. సాగర్ కుడి కాల్వకు గోదావరి జలాలను తరలించే పనులు 2026 జూన్ కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్టు అమల్లోకి వస్తే నాగార్జున సాగర్ కుడి కాల్వ ఆయకట్టుకు జీవం కానున్నది. సాగునీటి కరువు లేని ప్రాంతంగా ఆయకట్టు అవతరించనున్నది. జలహారతితో పల్నాడు, గుంటూరు, బాపట్ల,

సాగర్ ఆయకట్టుకు మహర్దశ

ప్రకాశం జిల్లాల్లోని ఆయకట్టుకు మహర్దశ పట్టనున్నది. ఈ పథకం వినియోగంలోకి వస్తే సాగర్ కుడి కాల్వ ఆయకట్టు సాగు నీటి సంక్షోభాన్ని అధిగమించవచ్చు. సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాల తరలింపు పథకానికి వైసీపీ ప్రభుత్వ హయాంలో పట్టిన గ్రహణం వీడిందని ఆయకట్టు రైతులు అభిప్రాయపడుతున్నారు. సాగర్ ఆయకట్టులో 2023లో సాగునీటి కరువు వచ్చింది. గత పదేళ్లలో మూడేళ్ల సాగు నీటి సంక్షోభం తలెత్తింది. పంటలు సాగు చేయలేక లక్షలాది మంది రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ఇది ఒకవిధంగా ప్రభుత్వానికి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చింది. ఈ పరిస్థితుల్లో నదుల అనుసంధానంలో సాగునీటి కరువును శాశ్వతంగా జయించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇదే జరిగితే ఆయకట్టు రైతులు ఏటా రెండు పంటలు సాగు చేసుకునే అవకాశం వస్తుంది. దీనిలో భాగంగా గోదావరి-బనకచర్ల అనుసంధానం చేసేందుకు ప్రణాళికను ప్రభుత్వం విడుదల చేసింది.

భూసేకరణకు ప్రతిపాదనలు

నదుల అనుసంధానంలో భాగంగా తొలుత ప్రకాశం బ్యారేజీ ఎగువన మూడు పంపుహౌస్‌లు నిర్మించడంతో పాటు ఆరు వరుసల్లో 4.57 కిమీ మేర పైపులు ఏర్పాటు చేసి నీటిని మళ్లించాల్సి ఉంది. అక్కడి నుంచి 40 కిమీ పైగా కాల్వ తవ్వాలి. మూడు సబ్‌స్టేషన్లు నిర్మించాలి. ఈ ప్యాకేజీలో రూ.1,815.39 కోట్లు ఖర్చు చేయాలి. రెండో ప్యాకేజీలో రెండు పంపుహౌస్‌లు నిర్మించాలి. 5.65 కిమీ మేర ఆరు వరుసల్లో పైపులు ఏర్పాటు చేయాలి. 15.95 కిలో మీటర్లు కాల్వ తవ్వాలి. రెండు సబ్‌స్టేషన్లు నిర్మించాలి. ఈ ప్యాకేజీలో రూ.550 కోట్ల విలువైన పనులు పూర్తి చేశారు. రూ.2,105.82 కోట్ల విలువైన పనులు చేయాలి. రెండు ప్యాకేజీలకు సంబంధించి సుమారు 466 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించాలని ప్రభుత్వం పల్నాడు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రక్రియ రానున్న 15 రోజుల్లో ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. భూసేకరణకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి కలెక్టరేట్ నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి.

చంద్రబాబు శంకుస్థాపన.. జగన్ నిలుపుదల

నదుల అనుసంధానం సాగర్ కుడికాల్వ వరకు గోదావరి జలాలను తరలించాలని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. గోదావరి జలాలను బొల్లాపల్లి జలాశయంలో నిల్వ చేసి అక్కడి నుంచి బనకచర్ల రెగ్యులేటర్‌కు తరలించిందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ పనులను మూడు దశల్లో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించగా ఎత్తిపోతల పథకానికి నకరికల్లు వద్ద 2018లో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. గోదావరి జలాలు 73 టీఎంసీలు మళ్లించి జవహర్ కుడికాల్వ ఆయకట్టుకు నీరు అందించాలన్నది ప్రధాన ఉద్దేశం. రూ.6020 కోట్ల వ్యయం అంచనాతో పనులు ప్రారంభించగా అప్పట్లో రూ.465 కోట్ల పనులు పూర్తయ్యాయి. వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఎత్తిపోతల పథకం పనులను పూర్తిగా నిలిపివేయించారు. దీంతో ఆయా పనులకు సంబంధించిన సామగ్రి ధరణికోట వద్ద వృథాగా పడి ఉన్నాయి.

జలహారతి.. ఇలా

గోదావరి నీటిని అమరావతి మండలం వైకుంఠపురం వద్ద కృష్ణానది నుంచి 66.59 కిలోమీటర్ల పైపులైన్ నిర్మించి సాగర్ కాల్వ 80వ మైలు వద్దకు తరలించేలా పథకాన్ని రూపొందించారు. 56.50 కిలోమీటర్లు గురుత్వాకర్షణ ద్వారా నీటిని తరలిస్తారు. 10.09 కిలోమీటర్లు ఎత్తిపోతల ద్వారా కుడి కాల్వవకు తరలిస్తారు. మొత్తం 20 పంపుల ద్వారా 148.68 మీటర్ల ఎత్తుకు 10.09 కిలోమీటర్ల మేర నీటిని ఎత్తిపోయాల్సి ఉంటుంది. ఆయకట్టుకు 73 టీఎంసీల నీటిని సరఫరా చేసే సామర్థ్యంతో ఎత్తిపోతల పథకాన్ని గతంలో రూపొందించారు. ఈ పనుల కోసం 466 ఎకరాల భూమి అవసరమవుతుందని అంచనా వేశారు. ఇందుకు సంబంధించిన సర్వే కూడా పూర్తి అయ్యింది. అమరావతి, క్రోసూరు, రాజుపాలెం మండలాల్లో మీదగా నకరికల్లు మండలంలోని సాగర్ కుడి ప్రధాన కాల్వలో నీటిని కలుపుతారు. ఆయా మండలాల పరిధిలో భూసేకరణకు రూ.1,044 కోట్లు వ్యయం అవుతుందని అంచనా.

చీర్స్@ రూ.9.93 కోట్లు

- ఖుషీగా నూతన సంవత్సర వేడుకలు
- డిసెంబరు 31న రికార్డు స్థాయిలో అమ్మకాలు
- పర్మిట్ల అనుమతితో విచ్చలవిడిగా విక్రయాలు



గుంటూరు కార్పొరేషన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): హ్యాపీ న్యూ ఇయర్.. హ్యాపీ న్యూ ఇయర్.. అంటూ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ.. 2024కు వీడ్కోలు పలుకుతూ మందు బాబులు వేడుకలు చేసుకున్నారు. డిసెంబరు 31 రాత్రి మందుబాబులు సంబురాల్లో మునిగితేలారు. చీర్స్ చెప్పుకుంటూ మంగళవారం ఒక్క రోజే రూ.9.93 కోట్ల మద్యం తాగేశారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం ఏరులై పారింది. పర్మిట్ల ముసుగులో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క రోజే రికార్డు స్థాయిలో రూ9.93 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. గుంటూరు నగరంతో పాటు మంగళగిరి, తాడేపల్లి, తెనాలి, రేపల్లె, బాపట్ల, పొన్నూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, సత్తెనపల్లి, గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల, మాచర్ల మున్సిపల్ కేంద్రాలతో పాటు పెదకాకాని, భట్టిప్రోలు, అమ రావతి, చేబ్రోలు తదితర మేజర్ పంచాయతీలు, పలు మండల కేంద్రాల్లో కూడా నూతన సంవత్సర వేడుకలను ప్రజలు భారీస్థాయిలో జరుపుకున్నారు. మిగిలిన వారికి భిన్నంగా మందుబాబులు గ్లాసుల గలగలలతో సందడి చేశారు. దీంతో ఎక్సైజ్ ఖజానా కాసులతో నిండిపోయింది. 2023 డిసెంబరు 31న రూ.9.21 కోట్ల అమ్మకాలు జరగ్గా ఈ ఏడాది రూ.9.93 కోట్ల అమ్మకాలు జరిగాయి.

పర్మిట్లతో మందు.. చిందు

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎక్సైజ్‌శాఖ ప్రత్యేకంగా అనుమతి ఇచ్చింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు చోట్ల మద్యం అమ్మకాలకు పర్మిట్ల పేరుతో అనుమతి ఇచ్చింది. పర్మిట్ అనుమతించిన ప్రాంతంలో ప్రవేశానికి రూ.500 చొప్పున వసూలు చేశారు. అక్కడ వీఐపీ సౌకర్యాలు కూడా ఉండటంతో మందుబాబులు పోటెత్తారు. రూ.20,000 చెల్లించిన వారికి సకల సౌకర్యాలు కల్పించారు. వాస్తవంగా పర్మిట్ అంటే నాలుగోడల మధ్య ఒక రూమ్‌లో మద్యం తాగేందుకు అనుమతి అని అర్థం. కానీ అందుకు భిన్నంగా పరిమిట్ల రూముల ముసుగులో ఆరు బయటే సకల సౌకర్యాలతో బార్లను మరిపించేలా ఏర్పాటు చేశా రు. ఇక్కడకు కొందరు కుటుంబ సమేతంగా తరలివచ్చారు. పాశ్చాత్య దేశాల సంస్కృతిని మరిపించేలా ఇక్కడ వాతావరణం నెలకొంది.

నవోత్సాహం

- అంతటా సందడే సందడి

నరసరావుపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మంగళవారం అర్ధరాత్రి ప్రారంభమైన నూతన సంవత్సర వేడుకలు బుధవారం వరకు కోలాహలంగా జరిగాయి. యువత కేరింతలతో అర్ధరాత్రి సందడి చేయగా.. మహిళలు ముంగిళ్లను రంగవల్లులతో తీర్చి దిద్దారు. భక్తులు ఆలయాలు, చర్చిలకు పోటెత్తారు. చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం వరకు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. నేతలు, అధికారుల ఇళ్లు, కార్యాలయాల వద్ద నూతన సంవత్సరం సందడి నెలకుంది. వారికి నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపేందుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ఉద్యోగులు, వివిధ వర్గాల వారు బారు లు తీరారు. వివిధ విద్యా సం స్థల్లో కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, యువకులు కేక్‌లు పంచు కుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



సీఎం చంద్రబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యేలు రామాంజనేయులు, నసీర్, మాధవి, కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు తదితరులు

మిర్చియార్డు కమీషన్ వ్యాపారుల్లో చీలిక
● గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్ ఎన్నికలు
6
ఎంబీబీఎస్ సీటు పేరుతో మోసాలు
కన్సల్టెన్సీపై కేసు.... ముగ్గురు నిందితుల అరెస్టు

కృష్ణమ్మ గట్టు కోత
రైతన్నకు గుండె కోత

కృష్ణమ్మ గుండె కోతపడిపోతోంది. వరదొస్తే వందల ఎకరాలు నదిలో కలసిపోతున్నాయి. వరద వచ్చిన ప్రతిసారీ నదీ తీరంలోని పంటలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఖరీదైన వాణిజ్య పంటలు పండే భూములు కృష్ణార్పణమయిపోతుంటే, మానవ తప్పిదాన్ని సరిదిద్దే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం అసలు ఆ దిశగా ఆలోచించిందేలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కృష్ణా తీరంలోని రైతులకు ఆశలు చిగురించాయి. నది ఒడ్డు కోతకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన గ్రాయిన్స్(నీటి ప్రవాహాన్ని మళ్లించే అడ్డుగోడలు) నిర్మాణం చేపడితే చాలావరకు కోతను నియంత్రించవచ్చు.

ఈపూరు-గాజుల్లంక మధ్య కృష్ణానది ఎడమ ఏటిగట్టు కోతకుగురై నదిలో కలసిపోయినచిత్రం



గ్రాయిన్ అంటే ఏటి గట్టు నుంచి నదిలోకి అడ్డుగా గోడను కొండ రాళ్ల సాయంతో నిర్మిస్తారు. ఇది ఒక చిన్నపాటి కట్టను పోలి ఉంటుంది. నదికి వరద వచ్చినప్పుడు ప్రవాహం నేరుగా ఒడ్డును తాకకుండా ఈ కట్టను తాకి, అక్కడి నుంచి మళ్లీ నదిలోకి ప్రవాహ దిశను మార్చుకుంటుంది. దీని కారణంగా ఎంతటి నీటి ప్రవాహం వచ్చినా ఏటి గట్టుకు ఇబ్బంది ఉండదు.

గత వరదల సమయంలో లంక గ్రామాల్లో పర్యటించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు రైతులకు ధైర్యం చెప్పారు. ఇకపై కోత ఏర్పడకుండా గ్రాయిన్స్ కానీ, విజయవాడ కృష్ణలంక దగ్గర ప్రకాశం బ్యా రేజి నుంచి వారధిపై వరకు నిర్మించినట్టు కాంక్రీట్ గోడల నిర్మాణం జరిగేలా చూస్తామని హామీలిచ్చారుకూడా. వారు చెప్పినట్టే గోడలు కానీ, గ్రాయిన్స్ నిర్మాణం కానీ జరిగితే కృష్ణా తీర గ్రామాలు సురక్షితంగా ఉంటాయి.

- వరదలకు ప్రకాశం బ్యారేజి దిగువున భారీ కోత
- నదిలో కలిసిపోతున్న వందల ఎకరాల భూమి
- ఇసుక విచ్చలవిడి తవ్వకాలూ ఒక కారణమే
- వైసీపీ సర్కారు పాలనలో పూర్తి నిర్లక్ష్యం
- కూటమి ప్రభుత్వం లోనయినా సాకారమయ్యేనా!

తెనాలి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఇటు గుం టూరు, అటు కృష్ణా జిల్లాలకు సంబంధించి రెండువైపులా 8 చోట్ల గ్రాయిన్స్ నిర్మించేందుకు ఒక్కొక్కదానికి రూ. 40 లక్షల చొప్పున రూ. 3.2 కోట్లు మంజూరుచేసింది. తర్వాత వచ్చిన వైసీపీ సర్కారు అసలు దీనిని పట్టించుకోలేదు. దీంతో గత ఐదేళ్లలో వచ్చిన భారీ వరదలకే ప్రకాశం బ్యారేజి దిగువున తాడేపల్లి నుంచి రేపల్లె మండలం లంకెవానిదిబ్బ మధ్య సుమారు 400 ఎకరాల వరకు కోత కారణంగా నదిలో కలసిపోయిందంటే ఎంత నష్టం వాటిల్లిందో అర్థమవుతుంది. అయితే ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం రావటంతో ఈ ప్రాంత వాసుల్లో ఆశలు చిగురించాయి. వీటితోపాటే మూడు చోట్ల చెక్ డ్యామ్‌ల నిర్మాణం కూడా జరిగిపోతుందన్న ఆశతో ఉన్నారు. ఇవే జరిగితే నది ఒడ్డు కోత పడకపోగా, ఉన్న భూ ముల్లో సిరులు పండే పరిస్థితి ఉంది. దీంతో రైతులు అత్యవసర పనుల కింద ముందు నదిలో గ్రాయిన్స్ నిర్మించాలని కోరుతున్నారు.

విచ్చలవిడి ఇసుక తవ్వకాలతోనే ప్రవాహం దిశమారి...

వైసీపీ సర్కారు వచ్చాక కృష్ణా నదిని తూట్లుపొడిచేసి ఇసుక రేణువు కనిపించనంతగా ఇసుక గుంతలు పెట్టిమరీ తవ్వేశారు. నది ఒడ్డున గుంతలుపెట్టి ఇష్టానుసారం ఇసుక తవ్వేయటంతో నదికి నీరు వచ్చినప్పుడు దాని ప్రవాహం దిశమారుతుంది. నిబంధనల ప్రకారం అయితే ప్రవాహానికి దగ్గర్లో ఇసుక తవ్వకాలు నేరం. నీరు బయటకు వచ్చేలా కూడా ఇసుక తవ్వటానికి వీలులేదు. ఇవేమీ ఇక్కడ అమలు కాకపోవటంతో నది మొత్తం లోయలను తలపించే గుంతలతో నిండిపోయింది. దీంతో 2019 నుంచి పలుమార్లు కృష్ణా నదికి వరదలు వచ్చాయి. అవన్నీ ఒకెత్తయితే, ఇటీవల భారీగా వచ్చిన వరద నది ఒడ్డును బలహీనపరిచింది. వరద ఉధృతంగా వచ్చినప్పుడు ప్రవాహ వేగానికి ఒడ్డు కోతకు గురయితే, వరద తగ్గుముఖం పట్టాక ఒడ్డు నానిపోయి ఉండటంతో నీటి ప్రవాహం తగ్గుతున్న కొద్దీ ఒడ్డు మట్టి పెళ్లలు విరిగిపడిపోతుంటాయి. ఈ తరహాలోనే ఈ ఐదేళ్లలో వచ్చిన వరదలకు 400 ఎకరాలకుపైగా ఒడ్డు విరిగిపోయి, చేలన్నీ నదిగా మారిపోయాయి. వైసీపీ సర్కారు రావటానికి ముందు టీడీపీ ప్రభు త్వం 8 గ్రాయిన్స్ నిర్మించటానికి నిధులు మంజూరు చేసి వెళ్లింది. ఆ తర్వాతయినా వాటిని పూర్తి చేసిఉంటే, ఇంతటి నష్టం జరిగేది కాదు.



అరవింద వారధి దగ్గర అప్రోచ్ గల్లంతయ్యేలా కోతపడిపోతున్న ఏటిగట్టు

ఏటి గట్టు సురక్షితంగా ఉండాలంటే గ్రాయిన్స్ నిర్మాణం ఒక్కటే ప్రస్తుత పరిష్కార మార్గం. నదికి ఏటా వచ్చే వరదలు వచ్చినప్పుడల్లా నీటి ప్రవాహం దిశ మార్చుకుంటుంది. అది చాలావరకు సహజసిద్ధంగా జరుగుతుండటం సహజం. దశాబ్ద కాలం క్రితం వరకు ఏటిగట్టు అంచుల వెంట భారీ వృక్షాలను, దడిలా అల్లుకునే పొదలను పెంచారు. తర్వాత ఇసుక తవ్వకాలు విచ్చలవిడికావటంతో సహజసిద్ధంగా మారాల్సిన దిశ, మానవ తప్పిదంతో ఎక్కడపడితే అక్కడ ఏటి గట్టును నాశనం చేసేసింది. నీటి దిశ మారుతున్న పరిస్థితులను గుర్తించి ఆ దిశకు అడ్డుగా గ్రాయిన్ నిర్మించేవారు. మూడు దశాబ్దాల

గ్రాయిన్స్ నిర్మాణం జరిగితేనే ఏటి గట్టు పదిలం

క్రితం చిర్రావూరు, పెదకొండూరు, కొల్లిపర, చిలుమూరు, జువ్వలపాలెం, ప్రాంతాల్లో నదిలోకి గ్రాయిన్స్ నిర్మించారు. ఆ తర్వాత ప్రవాహం దిశ మారుతున్నా, నిర్మాణాలు మాత్రం జగరలేదు. గత ఐదేళ్లలో అయితే మరింత కోత పెరిగిపోయింది. తాడేపల్లి, మంగళగిరి, దుగ్గిరాల మండలాలలోని ప్రాతూరు, చిర్రావూరు, పెదకొండూరు మధ్య చాలా భూమి విరిగిపడింది. చిర్రావూరు దగ్గర నదిలోని దిబ్బలుకూడా నదిలో విరిగిపడిపోయి కలసిపోయాయి. కొల్లిపర, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో అయితే పెద్ద కోతే ఏర్పడింది. నది మధ్యలో కొల్లిపర, కొల్లూరు మండలాలకు చెందిన గ్రామాలే కాకుండా, కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలానికి చెందిన గ్రామాలు కూడా ఉన్నాయి. దిబ్బ మొదట కొల్లిపర మండలానికి చెందిన కొత్తూరులంక ఉంది. ఇక్కడ భారీ కోత ఏర్పడిపోయింది. మరో నాలుగు పర్యాయాలు వరద భారీ స్థాయిలో వస్తే ఊళ్లు కనిపించకుండాపోయే ప్రమాదకర పరిస్థితి కూడా ఉంది.

ఇంటికో ఉద్యోగం

- యువతకు శిక్షణ.. ఉపాధి కల్పనే లక్ష్యం
- ప్రతీ నియోజకవర్గంలో నానో పార్కుల ఏర్పాటు
- 2025లో జిల్లా ప్రణాళికపై 'ఆంధ్రజ్యోతి'తో కలెక్టర్ నాగలక్ష్మి



గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్. నాగలక్ష్మి. కలెక్టర్‌గా ఆరు నెలల క్రితం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో నిరుద్యోగాన్ని తగ్గించే దిశగా తగిన ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే జిల్లా అభివృద్ధి ప్రణాళికని సీఎం చంద్రబాబుకు నివేదించి ఆమోదం తీసుకున్నారు. 2025 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పరిశ్రమలను ఏర్పాటు చేయించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించుకున్నారు. సీడాప్ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాల డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇప్పించి కుటుంబంలో కనీసం ఒక్కరికైనా ఉద్యోగం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నూతన సంవత్సరంలో చేపట్టబోయే వివిధ కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు.

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త, ఒక కుటుంబం - ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్న లక్ష్యం పెట్టుకున్నాం. 256 ఖాళీ స్థలాలను 19.4 లక్షల ఎస్ఎఫ్‌టీతో ఐటీకి ఊతమిచ్చేవి గుర్తించాం. 25,849 మందికి ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా స్కిల్ పెంపొందించే కోర్సుల్లో శిక్షణ ఇప్పిస్తాం. పీఎంఈజీపీ పథకం ద్వారా 850 యూనిట్లను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థాపించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. పీఎంఎఫ్ఎంఈ సపోర్టు స్కీమ్ ద్వారా 799 స్వయం సహాయక బృందాలకు మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సాయం చేస్తాం. ప్రతీ నియోజకవర్గంలో పది ఎకరాల్లో నానో పార్కుల ఏర్పాటుకు స్థలాలను గుర్తిస్తున్నాం. క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద ఒక్కో పార్కుకు రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు నిధులు కేంద్రం నుంచి వచ్చే అవకాశం ఉన్నది. మంగళగిరిలో గోల్డ్, వీవర్స్ సీడీపీలు ఏర్పాటు చేస్తున్నాం. దీనివల్ల స్వర్ణకారులు, చేనేతల మార్కెటింగ్ మెరుగుపడి ఆదాయం పెరుగుతుంది.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లా వెనుకబడింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మెరుగైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టాం. ఇప్పటికే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభించాం. అవసరమైన స్టడీ మెటీరియల్‌ని సరఫరా చేయిస్తున్నాం. సీనియర్ ఉపాధ్యాయులకు బాధ్యతలు కేటాయించి పర్యవేక్షింప చేస్తున్నాం. తరచుగా పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లు పెట్టి సమీక్షిస్తున్నాం.

దిగుబడులపై దృష్టి

ధాన్యం సాగులో సాంప్రదాయ రకాలుకు బదులుగా వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే కొత్త విత్తనాలను తీసుకొచ్చి ఎక్కువ దిగుబడుల సాధనపై దృష్టి పెట్టాం. వరి, పత్తిలో సూక్ష్మపోషక లోపాలను సరిదిద్దుతున్నాం. ప్రకృతి వ్యవసాయం 80 గ్రామాల్లో అమలు చేస్తున్నారు. దీనిని ఈ సంవత్సరం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

మౌలిక సదుపాయాల కోసం చర్యలు

జిల్లాలో రోడ్డు, రైల్ కనెక్టివిటీని పెంచేందుకు అవసరమైన ప్రాజెక్టులు చేపట్టాం. సీఆర్ఐఎఫ్, సేతు బంధన్ స్కీమ్‌ల కింద ఆరు ఆర్‌వోబీలు జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో నిర్మించేందుకు డీపీఆర్‌లు రూపుదిద్దుకుంటున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసేందుకు స్టోరేజ్ సదుపాయా లను విస్తరింప చేస్తున్నాం. మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కుని జిల్లాలో ఎక్కడైనా ఏర్పాటు చేయాలని చూస్తున్నాం.

జిల్లా రిసోర్స్ పర్సన్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ పథకం కింద జిల్లా రిసోర్సు పర్సన్స్ (డీఆర్‌పీఎస్) ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ టి.విజయలక్ష్మి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ప్రతి మండలానికి ఒక డీపీఆర్‌ను రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తా రని తెలిపారు. అర్హులైనవారిని గుర్తించి బ్యాంకులతో సమన్వయం చేయ డం, రుణాలు సమకూర్చడం, యూనిట్ స్థాపనను ప్రోత్సహించి ఎఫ్ఎస్ ఎస్ఐ లైసెన్స్ ఇప్పించడం ఉద్యం యాప్‌లో నమోదు చేయడం వంటి సహాయ సహకారాలను గ్రామీణాభివృద్ధి శాఖ అందిస్తుందని తెలిపారు. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, స్మార్ట్ ఫోన్ కలిగి ఉండడం, ఇంటర్నెట్, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండడం అర్హతలుగా ప్రకటించామని, దరఖాస్తుదారుల వయసు 21 నుంచి 30 ఏళ్ల మధ్యలో ఉండాలని వివరించారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 5 ఆఖరు తేదీగా ప్రకటించారు.

జూట్‌బ్యాగ్స్, మగ్గం వర్కులో మహిళలకు ఉచిత శిక్షణ

గుంటూరు(విద్య),జనవరి 1 (ఆంధ్రజ్యోతి): యూనియన్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జ్యూట్‌బ్యాగులు, మగ్గం వర్కు(బ్యాండ్ వర్కు అండ్ పెయిటింగ్) కోర్సుల్లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ జీబీ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యూట్ బ్యాగ్స్ శిక్షణ ఈనెల 17 నుంచి, మగ్గం వర్కు 22 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని యువతులు, మహిళలకు ఈ శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణకు 19 నుంచి 45 సంవత్సరాలలోపు వయసు ఉన్న యువతులు, మహిళలు అర్హులని పేర్కొన్నారు. ఉచిత శిక్షణతో పాటు వసతి,భోజన సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తెల్లరేషన్‌కార్డు, ఆధార్,నాలుగు పాస్‌పోర్టుసైజ్ ఫొటోలతో యూనియన్ బ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ, డోర్ నం.14-1-14, ఓల్డ్‌బ్యాంకు స్ట్రీట్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు (ఫోన్ నంబరు 0863-2336912)లో సంప్రదించాలని సూచించారు.



చేనేత సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

చేనేత పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మంగళగిరి సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మానవ జాతికి నాగరికత నేర్పిన చేనేత వృత్తి పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళగిరి సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రామకృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా చేనేత వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా, చేనేత పరిశ్రమ తీరుతెన్నులు మాత్రం మారడంలేదని అన్నారు. దేశంలోనే వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న చేనేత పరిశ్రమ కునారిల్లడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు మాటాడుతూ చేనేత సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించకుండా మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. అరకొరగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో కూడా కోత విధిస్తున్నారని మండిపడ్డారు. చేనేత వృత్తులను పరిరక్షించుకోకపోతే భవిష్యత్ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నేతలు బుగుడె మాధవస్వామి, జొన్నాదుల వరప్రసాద్, పవన్, తాటిపాముల లక్ష్మీ పెరుమాళ్లు, బత్తూరి మోహనరావు, గొట్టుముక్కల బాలాజీ, నందం బ్రహ్మేశ్వరరావు, గజవల్లి వెంకట కృష్ణ, బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, గోలి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మిర్చియార్డు కమీషన్ వ్యాపారుల్లో చీలిక

- గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్ ఎన్నికలు
- ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- ఇంకా తమ పెత్తనమే కొనసాగించాలని వైసీపీ పట్టు
- వైసీపీ సానుభూతిపరులకు వ్యతిరేకంగా మరో సంఘం!
- కీలక ఎన్నికలను పట్టించుకోని టీడీపీ, జనసేన



ది గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్ పాలకవర్గం ఎన్నికకు నామినేషన్లు దాఖలు చేస్తున్న వైసీపీ మద్దతుదారులు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డులో కీలకమైన 'ది గుంటూరు చిల్లీస్ కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్' ఎన్నికలపై అధికార టీడీపీ కూటమి నేతలు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. దశాబ్దాల తరబడి ఈ సంఘంపై వైసీపీ నేతలదే పెత్తనం కొనసాగుతోంది. ఇక ఆ పార్టీ అధికారంలో ఉంటే వాళ్లు ఆడిందే ఆట... పాడిందే పాట అన్నట్లుగా మిర్చియార్డులో పరిపాలన ఉండేది. ఎవరైనా తమ అవినీతికి అడ్డుపడితే రైతులు, హమాలీలు, దొడ్డికాపలాదారులను రెచ్చగొట్టి రోడ్డెక్కిస్తారు. అంతటితో ఆగకుండా అధికారుల కార్యాలయాలు, వాహనాలపై దాడులు కూడా చేయిస్తారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గత ఎన్నికల్లో కూకటి వ్రేళ్లతో సహా పెకిలించుకుపోవడంతో మిర్చియార్డుపైనా ఆ పరిస్థితే ఉంటుందని మిగతా వర్గాలు భావించాయి. అయితే ,అందుకు విరుద్ధంగా కూటమిలో కొంతమంది నేతలను అడ్డురాకుండా చేసుకొని తిరిగి అసోసియేషన్‌లోని అన్ని పదవులను దక్కించుకొనేలా వైసీపీ సానుభూతిపరులు అన్ని పనులను చక్కబెట్టుకొంటున్నారు.

గుంటూరువ్యవసాయ మార్కెట్ కమిటీలో దాదాపుగా 680 మందికి పైగా కమీషన్ ఏజంట్ లైసెన్సులు కలిగిన వ్యాపారులు ఉన్నారు. అయితే, వీళ్లలో సింహభాగం వైసీపీ సానుభూతిపరులే. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆ పార్టీ అభ్యర్థులకు పార్టీ ఫండ్ వసూలు చేసి ఇస్తుంటారు. గత ఎన్నికల్లోనూ ఇలానే వసూలు చేసి ఇచ్చారు. అంతేకాకుండా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా యార్డులో నిబంధనలకు విరుద్ధంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించేలా సహకరించారు. అప్పటి పాలక వర్గం పదవీకాలం ముగియడంతో అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 9న ఈ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నెల 1వ తేదీతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగిసింది. టీడీపీ తరపున కర్లపూడి వెంకటేశ్వరరావు ప్యానెల్‌ని ఏకగ్రీవం చేయాలని బీసీ సామాజికవర్గాలకు చెందిన వ్యాపారులు కోరగా అందుకు వైసీపీ సాను భూతి పరులు ససేమిరా అన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా దాది నరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శిగా ముక్కాల విజయ భాస్కరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జంగా నర్సిరెడ్డి, ఉప కార్యదర్శిగా అన్నపరెడ్డి రవికుమార్ నామినేషన్లు వేశారు. ఆర్యవైశ్య సామాజికవర్గానికి కేటా యించిన కోశా ధికారి పదవికి ఎవరూ నామినేషన్ వేయలేదు.

కాగా, వైసీపీ సానుభూతిపరులు ఎన్నికల్లో పోటీకి దిగడంతో యార్డులోని మిగతా ఓసీ, బీసీ, ఇతర రాష్ట్రాల కమీషన్ ఏజంట్‌లు ఎన్ని కలకు దూరంగా ఉండాలని నిర్ణయించారు. అంతేకాకుండా, కమీషన్ ఏజంట్స్ అసోసియేషన్‌ని వేరొకటి ఏర్పాటు చేసి గుర్తింపు తీసుకోవాలని నిర యించారు. ఈ నెలలోనే 'మిర్చి కమీషన్ ఏజంట్స్ చాంబర్' పేరుతో అసోసియేషన్‌ని ఏర్పాటు చేసి రిజిష్టర్ చేయిస్తామని వైసీపీ వ్యతిరేకులు తెలిపారు. ఇదిలావుంటే, వైసీపీ నేతలు ఈ అసోసియేషన్‌లో ఎలాగైనా తమ సానుభూతిపరులే ఉండాలని రంగంలోకి దిగగా టీడీపీ, జనసేన, బీజేపీకి చెందిన ఒక్క నేత కూడా యార్డులో కూటమి ప్రభుత్వ మద్దతుదారులకు అండగా రాకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



సీఎస్‌తో చర్చిస్తున్న ఎస్ఆర్ఎం ప్రతినిధులు

ఎస్ఆర్ఎంలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్

- హాజరుకానున్న సీఎం చంద్రబాబు

మంగళగిరి సిటీ, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ నిర్వహించేందుకు మంగళ గిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూని వర్సిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఫిబ్రవరి లేదా మార్చి నెలలో రెండు రోజుల పాటు ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని వర్సిటీ నిర్ణయిం చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, అప్లికేషన్లలో ఆవిష్కరణలు, సవాళ్లు, భవిష్యత్తు అవకాశాలపై సమగ్రంగా చర్చించేందుకు వీలుగా సదస్సు నిర్వహిం చాలని భావిస్తోంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే పరిశ్రమలు, అంకుర సం స్థలు, వాటాదారులను ఒకేచోట సమావేశపరిచి గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి సైతం సమ్మిట్ దోహద పడేలా రూపకల్పన చేస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్ఆర్ఎం గ్రూపు రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు, చీఫ్ స్ట్రాటజిక్ ఆఫీసర్ జానకీరామన్‌లు సీఎం కార్యాలయానికి వెళ్లి సమ్మిట్ నిర్వహణపై అధికారులతో చర్చించారు. మార్చి 21, 22 తేదీల్లో సమ్మిట్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు హాజరై సమ్మిట్‌ను ప్రారంభించాలని కోరారు. అనం తరం ఎస్ఆర్ఎం ప్రతినిధుల బృందం ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ కే.విజయానంద్‌ను కలిశారు.

ప్రభుత్వాస్పత్రికి విరాళంగా స్మార్ట్ బోర్డ్

గుంటూరు మెడికల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థి, కార్డియాలజిస్ట్ డాక్టర్ షేక్ మౌలాలీ గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి జనరల్ మెడిసిన్ విభాగానికి బుధవారంరూ.3.50 లక్షల విలువైన స్మార్ట్ బోర్డ్‌ను విరాళంగా అంద జేశారు. వైద్య విద్యా ర్థులకు పాఠాలు బోధించేందుకు ఈ స్మార్ట్ బోర్డ్‌ను విని యోగిస్తారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వీ సుందరాచారి దీనిని ప్రారంభించారు. వితరణతో మాతృ విద్యా సంస్థకు విరాళం అందిం చిన డాక్టర్ మౌలాలీని వైద్య బోధన సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, డాక్టర్ శైలజ పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111,119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00



ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తిని కలిసిన ఏఎన్‌యూ వీసీ ఆచార్య కే గంగాధరరావు, ఇతర అధికారులు

ఉన్నత విద్యామండలి చైర్మన్‌తో వర్సిటీ అధికారుల భేటీ

పెదకాకాని, జనవరి1 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కే.మధుమూర్తిని ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి వీసీ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్‌చార్జి రెక్టార్ ఆచార్య కే రత్న షీలామణి, ఇన్‌చారి రిజిస్ట్రార్ ఆచార్య జీ సింహాచలం బుధ వారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా నియమితులైన సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై, వర్సిటీలో జరుగుతున్న విద్యా విషయక, పరిశోధన అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. చైర్మ న్‌గా విశ్వవిద్యాలయాల అభివృద్ధిలో దూరదృష్టి ఎంతో కీలకంగా ఉం టుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉన్నత విద్య బలోపేతానికి కృషి చేయాలి

ఆచార్య మధుమూర్తి స్పందిస్తూ రాష్ట్రంలో ఉన్నత విద్య బలోపేతానికి ప్రతి ఒక్క విశ్వవిద్యాలయం తమ వంతు కృషి చేయాలని చెప్పారు. అందులో భాగంగా అన్ని విశ్వవిద్యాలయాలను మెరుగైన స్థానంలో నిలిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా ఉన్నత విద్య అభ్యసించే వారి సం ఖ్యను పెంచి వారికి ఉన్నత ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి తగు సలహాలు సూచనలు వచ్చే విధంగా వినూత్న ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ధనుర్మాస వ్రత మహోత్సవాలు



పూజల్లో పాల్గొన్న చినజీయర్ స్వామి

మంగళగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): యదుకుల తిలక రత్న ట్రస్టు ఆధ్వర్యంలో మంగళ గిరి బాపూజీ విద్యాలయంలో ధనుర్మాస వ్రత మహోత్స వాలు వైభవంగా జరుగు తున్నాయి. పది హేడవ రోజున బుధవారం 17వ పాశురాన్ని భక్తులకు చిన జీయర్‌స్వామి వివరించారు. మనిషి ప్రవృత్తి, విధి విధానాలు మొదలైన విష యాలను వివరించారు.

భర్తను హతమార్చిన భార్య



మృతుడు అమరేంద్రబాబు

రేపల్లె, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): వేధింపులు తాళలేక భర్తను హత మార్చిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. ఈ సంఘ టనకు సంబంధిం చిన వివరాలను రూరల్ సీఐ సురేష్‌బాబు కథనం ప్రకారం, కొత్తపాలెంకు చెందిన అరుణ, నిజాంపట్నం మండలం గోకర్ణమఠంకు చెందిన అమరేంద్రబాబుకి పదేళ్ల క్రితం వివాహ మైంది. వీరికి ఒక అమ్మాయి, ఒక అబ్బాయి ఉన్నారు. గత నాలుగేళ్ళుగా అమరేంద్రబాబు మద్యంకు బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో భార్యభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈక్రమంలో అరుణ తన స్వగ్రామం కొత్తపాలెంలో ఉంటోంది. భర్త అమరేంద్రబాబు మంగళవారం సాయంత్రం ఆమె ఇంటికి వెళ్లాడు. భార్యని ఇంటికి రావాలని గొడవకు దిగాడు. మద్యం మత్తులో ఉన్న భర్త తన ఇష్టానుసారంగా మాట్లాడటమే కాకుండా, ఆమెపై చేయిచేసుకున్నాడు. అరుణ, మామ నాగవర్ధన్, అత్త వెంకటలక్ష్మి, బావ మరిది కృష్ణబాబు, కర్రలతో కొట్టడంతో అమరేంద్రబాబు (38) అక్కడిక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పరిశీలించామని, గొడవకు గల కారణాలు చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అనంతరం పంచనామం నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. అమరేంద్రబాబు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వాహన చోదకుడు మృతి

భట్టిప్రోలు (కొల్లూరు), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన ఘటనలో వాహనచోదకుడు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ శివయ్య తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని చింతమోటుకి చెందిన శొంఠి సుబ్బారావు (65), శొంఠి నాగబాబు బుధవారం ఉదయం ద్విచక్ర వాహనంపై వెల్లటూరు వెళుతున్నారు. కరకట్ట దిగుతున్న క్రమంలో వెల్లటూరు నుంచి కిష్కింధపాలెం వెళుతున్న కారు వేగంగా వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. దట్టంగా అలముకున్న పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం కనిపించకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్ తెనాలి వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ సుబ్బారావు మృతి చెందాడు. మృతుడి భార్య కృష్ణకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ సీటు పేరిట మోసాలు

- విద్యార్థుల నుంచి రూ. లక్షల్లో వసూలు
- ఓ నకిలీ కన్సల్టెన్సీ సంస్థపై కేసు
- ముగ్గురు నిందితుల అరెస్ట్

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : తక్కువ ఖర్చులో ఎంబీబీఎస్ పూర్తి చేయిస్తామని తల్లిదండ్రులకు ఆశలు కల్పించి... ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని నమ్మించి... లక్షల్లో డబ్బులు వసూలు చేసి... తీరా అక్కడికి వెళ్ళిన తర్వాత అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తూ విద్యార్థులను ఇబ్బంది పెడుతూ కేసులు పెట్టి వేధిస్తున్న ఓ నకిలీ కన్సల్టెన్సీ సంస్థ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ముగ్గురు నిందితులను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు బుధవారం సౌత్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మల్లికార్జున రావు, వట్టిచెరుకూరు సీఐ ఎం రామనాయక్ నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. అరెస్టయిన వారిలో వట్టిచెరుకూరు మండలం ముట్లూరుకి చెందిన కన్నా బాల రవితేజ, ఆయన తండ్రి బాల శౌరయ్యతో పాటు ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జగన్నాథపురానికి చెందిన పొర రవికుమార్ అనే ముగ్గురు నిందితులు ఉన్నారు.

డీఎస్పీ కథనం మేరకు వివరాలు, ముట్లూరుకు చెందిన బాల రవితేజ ఇంటర్ మీడియెట్ చదివాడు. గతంలో ఓ కన్సల్టెన్సీ సంస్థలో కొంతకాలం పనిచేశాడు. ఆ అనుభవంతో సుమారు 10 ఏళ్ల క్రితం రైట్ ఛాయిస్ జెఎస్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సం స్థను గుంటూరులోని అరండల్‌పేట 6/2లో ఏర్పాటు చేశాడు. అందులో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ తరువాత దీనికి అనుబంధంగా హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నంలలో బ్రాంచ్ లు కూడా ఏర్పాటు చేశాడు. తమ సంస్థ ద్వారా ఫిలిప్పీన్స్ లోని పెర్‌పెట్యువల్ హెల్ప్ అనే మెడికల్ కళాశాలలో తక్కువ ఖర్చులో ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని, హాస్టల్ వసతి కూడా ఉందని చెప్పి విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పే వాడు. ఆ తరువాత విద్యార్థులను ఫిలిప్పీన్స్‌కు తీసుకువెళ్లి, కాలేజీ ఫీజులు కట్టకుండా అధిక మొత్తంలో డబ్బులు ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేసేవారు. ముందుగానే విద్యార్థుల వద్ద వారి పాస్‌పోర్టు, వీసా, ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని తమ వద్ద ఉంచుకొని అక్కడికి వెళ్లిన తర్వాత తిరిగి కళాశాల ఫీజు, హాస్టల్ ఫీజు అంటూ లక్షలు డిమాండ్ చేసేవారు. ఇవ్వని వారిని ఇబ్బందులకు గురిచేసేవారు. దీంతో విద్యార్థులు అక్కడ కళా శాలలో చేరలేక లేక తిరిగి రాలేక సత మతమయ్యేవారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు వారు అడిగినంత డబ్బు చెల్లించి నష్టపోతుండగా, విద్యార్థులు అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారు అడిగినంత మొత్తం చెల్లించని విద్యార్థులపై అక్కడ కేసులు పెట్టి జైలుకు కూడా పంపుతున్నారు. ఈ తరహా మోసంపై 2023లో గుంటూరులోని ఈ సంస్థపై కడప జిల్లా పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదైంది. దీంతో, గుంటూరులోని కార్యాలయాన్ని మూసివేసి విజయవాడలో మరో కార్యాలయాన్ని తెరిచారు. ఈ సంస్థ తరపున హైదరాబాద్‌లో పొరా రవి కుమార్, వెంకట్ అనే ఇద్దరు బ్రాంచ్ కార్యాలయాన్ని నిర్వ హిస్తున్నారు. ఈ సంస్థ తరపున రవి కుమార్ మేనకోడలు పెరు మాళ్ళపల్లి లోహిత, మురుపాల గీతిక, నారాయణ పవన్ కల్యాణ్, పొలిమేర శివ అనే వారు ఫిలిప్పీన్స్ లో ఉండి అక్కడ విద్యార్థులను కళాశాలలో, హాస్టల్లో చేర్పించి అధిక మొత్తం డబ్బు డిమాండ్ చేస్తూ ఇవ్వని వారిని కేసుల పేరుతో వేధిస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తుంటారు. ఈ సంస్థ గుట్టు ఓ బాధితుడు తండ్రి ఫిర్యాదుతో రట్టు అయింది.



వివరాలు వెల్లడిస్తున్న సౌత్ డీఎస్పీ మల్లికార్జునరావు, వట్టిచెరుకూరు సీఐ రామానాయక్, వెనుక నిందితులు

ఎస్పీని ఆశ్రయించిన బాధిత విద్యార్థి తండ్రి

పల్నాడు జిల్లా గురజాలకు చెందిన శీలంనేని శ్రీనివాసరావు తన కుమారుడిని ఫిలిప్పీన్స్‌లో ఎంబీబీఎస్‌లో చేర్పించేందుకుగాను ఈ సంస్థను సంప్రదించాడు. దీంతో శ్రీనివాసరావు నుంచి సంస్థ నిర్వాహకుడు బాల రవితేజ ఎంట్రీ ఫీజు, అడ్మిషన్ ఫీజు, వీసా ఖర్చు, హాస్టల్ ఫీజు అంటూ వివిధ రకాలుగా ఖర్చులు చూపి రూ.21 లక్షల 59 వేలు వసూలు చేశాడు. శ్రీనివాసరావు కుమారు డిని ఫిలిప్పీన్స్ తీసుకెళ్లి అక్కడ కాలేజీలో గాని, హాస్టల్లో గాని పైసా చెల్లించ కుండా వాటన్నింటికీ మళ్ళీ అధిక మొత్తంలో డబ్బు చెల్లించా లంటూ ఒత్తిడి చేయడంతో బాధిత విద్యార్థి తండ్రి శ్రీనివాస రావు, ఎస్పీ సతీష్ కుమార్‌ను ఆశ్రయించారు. ఎస్పీ ఆదేశాలతో సౌత్ డీఎస్పీ ఆధ్వర్యంలో వట్టిచెరుకూరు సీఐ ఎం రామా నాయక్ చీటింగ్ కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా విచారణ చేయగా తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ నాడుకు చెందిన అనేక మంది విద్యార్థులను ఫిలిప్పీన్స్ తీసుకెళ్లి ఈ తరహా మోసాలకు పాల్పడినట్లు తేలింది. బాల రవితేజనే స్వయంగా విద్యార్థులను ఫిలిప్పీన్స్ తీసుకువెళ్లి అక్కడ చేర్పించి వస్తుంటాడని డీఎస్పీ తెలిపారు. బాల రవితేజ, ఆయన తండ్రి బాలశౌరయ్య, హైదరాబాద్ బ్రాంచ్ కార్యాలయం నిర్వహిస్తున్న పొర రవికుమార్‌లను బుధవారం అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నిందితురాలు లోహిత ఇటీవలే ఫిలిప్పీన్స్ నుంచి వచ్చిందని, ఆమె కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. గీతిక, పవన్ కల్యాణ్ , పొలిమేర శివలను త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు. హైదరాబాద్ లో కార్యాలయం నిర్వహణ చూస్తున్న మరో వ్యక్తి వెంకట్ పాత్రపై కూడా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. బాల రవితేజ తన భార్యను అమెరికాలో చదివిస్తున్నాడని, ముటూరులో రూ.40 లక్షలతో నూతనంగా ఇంటిని నిర్మించాడని తెలిపారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

కాలేజ్ హాస్టల్‌లోకి వంట వారు కావలెను. హాస్టల్‌లో 40 మందికి వంట చేయాలి, వసతి సౌకర్యం ఉంది, ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించవలెను. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్, తెనాలి. సెల్: 9290769284. AJG-203821

గుంటూరు సిటీ బృందావన్ గార్డెన్స్ నందు ప్రముఖ కార్పొరేట్ రెస్టారెంట్‌లో పని చేయుటకు స్టీవార్డ్స్ (M/F) -5, సిస్టం వర్క్ (బిల్లింగ్) లేడీస్ కావలెను. మంచి జీతము, వసతి కల్పించబడును. సంప్ర: 9573268961, 6281177373. AJG-203291

ఇల్లు అమ్మకము

Newly Constructed 2 BHK House with 3 Car Parking. 40f. Road, VIP Road, Guntur. Rs. 75L. No Brokers Please Contact : 9848331042. AJG-204013

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 98852 71281
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 91103 23914
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్: 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెబితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము: నం. 24-B, గాంధీనగర్, కుంభకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)

[illegible]

ప్రదేశం: తెనాలి, తేది: 27.12.2024 అధీకృత అధికారి

సెంట్రల్ ఆఫీసు: నెం. 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం - 612001. CIN - L65110TN1904PLC001287. టెలిఫోన్ నెం.0435-2402322, ఫ్యాక్స్: 0435-2431746, వెబ్‌సైట్: www.cityunionbank.com

ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: 3/2 బ్రాడీపేట, గుంటూరు-522002.
కొత్తపేట బ్రాంచి

స్థిరాస్తి స్వాధీన ప్రకటన (Appendix-IV)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002, సెక్షన్ 13(4) రూల్ 8(1) ప్రకారము

లోన్ నెం: 000430071001266/ML

[illegible]

సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత: శ్రీ అవుల శ్రీనివాసరెడ్డి, తండ్రి: అవుల సుబ్బారెడ్డి, కో-అబ్లిగెంట్: శ్రీమతి అవుల నాగమల్లేశ్వరి, భర్త: శ్రీ అవుల శ్రీనివాసరెడ్డి, చిరునామా: డోర్ నెం. 15-8-191, 2వ లైన్, జాకీర్ హుస్సేన్ నగర్, పాత గుంటూరు, గుంటూరు-522001 గార్లను సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీ చెల్లించవలసిందిగా ది.01-10-2024న డిమాండ్ నోటీసు జారీచేసియున్నారు.

ఋణగ్రహీతలు/కో-అబ్లిగెంట్లు/ హామీదారులు/ తనఖాదారులు సదరు సమయము లోపుగా తిరిగి చెల్లించటంలో విఫలమైనందున, ఋణగ్రహీతలు/హామీదారులు/కో-అబ్లిగెంట్లు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందు మూలముగా ప్రకటించునది ఏమనగా సదరు నిబంధన లోని రూలు 8 తో చదువుకోవలసిన సదరు చట్టం నందలి 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు తేది.27-12-2024న ఆస్తులను (లాంచనాత్మకంగా) స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు/కో-అబ్లిగెంట్లు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైన బ్యాంకు వారి బకాయి మొత్తములనకు మరియు వాటిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, కొత్తపేట బ్రాంచి వారి చార్జీకి లోబడి ఉంటాయి.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002, సెక్షన్ 13(8) యొక్క నిబంధన ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/కో-అబ్లిగెంట్లు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుటకై శ్రద్ధ వహించవలెను.

1) డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తము లోను నెం. 000430071001266 కు ది.30-09-2024 నాటికి బకాయి మొత్తము రూ.31,89,973/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బైమూడు రూపాయలు మాత్రము) మరియు 01-10-2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
2) ప్రస్తుత బకాయి మొత్తము లోను నెం. 000430071001266 కు ది.30-11-2024 నాటికి రూ.33,58,397/- (అక్షరాలా ముప్పైమూడు లక్షల యాభైఎనిమిది వేల మూడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రము) మరియు 01-12-2024 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు కూడా చెల్లించవలెను.
3) ఆస్తులను (లాంచనాత్మకంగా) స్వాధీనము చేసుకొన్న తేది : 27-12-2024.

స్థిరాస్తి వివరములు :
అవుల శ్రీనివాసరెడ్డి ఆస్తి వివరములు


గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ జిల్లా యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరి టౌన్ సర్వే కానటువంటి గుంటూరు గ్రామ డి.నెం.481/బి రు, సమీప డోర్ నెం.15-18-3రు, అసెస్‌మెంట్ నెం.20610/ఏ/1 రు గల కలిగినట్టి ఆర్‌సిసి డాబా ఇల్లు స్థలమునకు హద్దులు: తూర్పు: అవుల కోటేశ్వరమ్మగారి ఆస్తి హద్దు-అ.59 లు, దక్షిణం: తెనాలి రోడ్ (నందివెలుగు మెయిన్ రోడ్డు) హద్దు-అ.30-6.1/2 లు, పడమర: వై.రామచంద్రరెడ్డి గారి ఆస్తి హద్దు - అ.59లు, ఉత్తరం: తోట భీమారావు గారి స్థలము హద్దు-అ.30-6.1/2 లు, ఈ హద్దుల మధ్య చ.గ.200 లు లేక చ.మీ.167.23లు స్థలము ఇందులోని ఆర్.సి.సి డాబా ఇంటితో సహా.

తేది : 02-01-2025 సం/- అధీకృత అధికారి
స్థలం : గుంటూరు ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి., కొత్తపేట బ్రాంచి, గుంటూరు.

గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రః 99854 11213 99854 11225 | 99854 01877 99854 04047 99854 01614


టీడీపీ జిల్లా అధ్యక్షుడు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్‌ను గజమాలతో సత్కరిస్తున్న అభిమానులు

ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ


మంత్రి పెమ్మసానికి జ్ఞాపిక అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి దంపతులు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెబుతున్న పోలీసు అధికారులు


మంత్రి పెమ్మసానికి బహుమతి అందజేస్తున్న దేగల ప్రభాకర్

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు పలువురు ప్రముఖులు నూతన ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, రామచంద్రరావు దంపతులు గుంటూరులోని మంత్రి కార్యాలయంలో కలిసి ఆయనకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పెమ్మసానికి ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ నేతృత్వంలో బీసీ నేతలు కేంద్ర మంత్రి పెమ్మసాని సహా ప్రజా ప్రతినిధులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ జిల్లా కార్యాలయంలో..

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో కంచర్ల శివరామయ్య, అడకా శ్రీనివాసరావు, జంపని హనుమంతరావు, దామచర్ల శ్రీనివాసరావు, వేములకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలు నసీర్, గళ్లా మాధవి కార్యాలయాల్లో...

గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి ప్రజలు, పలువురు నేతలు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవిని కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు పెన్నులు, పుస్తకాలు అందజేయడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులతోపాటు పోలీసు అధికారులు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంకి కలెక్టర్, ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి కలెక్టర్, ఎస్పీతో పాటు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ ఏ.భార్గవ తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా వెళ్లి పుష్పగుచ్ఛాలు అందజేశారు. సీఎం మాట్లాడుతూ జిల్లాకు మంచి టీమ్ ఉందని, అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి అగ్రపథాన నిలబెట్టాలని సూచించారు. అలాగే ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసిర్, గళ్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్ కూడా చంద్రబాబును కలిశారు.

సీఎస్ విజయానంద్‌ని కలిసిన కలెక్టర్, కమిషనర్

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్‌ని ఆయన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ నాగలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌తో పాటు నగరపాలకసంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జేసీ భార్గవతేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హాలు సీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి పలువురు అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో తొలుత సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డీఆర్‌ఓ షేక్ ఖాజావలి, గుంటూరు ఆర్‌డీవో కే శ్రీనివాసరావు, యంటీయంసీ కమిషనర్ అలీం బాష మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ, డీఎస్‌వో కోమలి పద్మ, డీఈవో శైలజ, బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి, డిప్యూటీ కమిషనర్ లేబర్ గాయత్రి దేవి, ఏడీ మార్కెటింగ్ రాజబాబు, ఉప రవాణ కమిషనర్ కే సీతారామిరెడ్డి, ఏడీ మత్స్య శాఖ గాలిదేముడు, ఉద్యాన శాఖ డీడీ బీ రవీంద్ర, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాష్ తదితర శాఖల జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

మేయర్ కావటికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడుకు బుధవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సంపత్‌నగర్‌లోని కార్యాలయంలో మేయర్ కావటిని కలిసిన నగరపాలక సంస్థ అధికారులు, అనధికారులు, కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు శాలువా, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు ఉన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు

గుంటూరు(తూర్పు), జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని నగర ప్రజలు ప్రత్యేక ప్రార్థనలు, పూజలలో పాల్గొన్నారు. అయా చర్చిల వద్ద నూతన ఏడాదిలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. నార్త్ ప్యారీస్, ఈస్ట్ ప్యారీస్, ఇతర చర్చిల వద్ద జరిగిన ప్రార్థనల్లో విశ్వాసులు అధికంగా పాల్గొన్నారు. నూతన ఏడాది సందర్భంగా ఆలయాల వద్ద అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, విశేష అభిషేకాలు జరిపారు. స్వామి వారిని దర్శించుకునేందుకు వేకువజామునే భక్తులు బారులు తీరారు.

కార్పొరేషన్‌లో....

గుంటూరు కార్పొరేషన్, జనవరి1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం (2025)లో ప్రజలం దరికీ అన్నీ శుభాలే జరగాలని నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు మేయర్‌ని సంపత్‌నగర్‌లోని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ డివి జన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిష నర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముఠా వర్కర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డు కార్యదర్శి వి ఆంజనేయులుకు మార్కెట్‌యార్డు ఎగుమతి, దిగుమతి దుకాణాల ముఠా వర్కర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డొంకెన సుబ్రమణ్యం, నాయకులు జెహెచ్ సుబ్బారావు, ఎన్‌కే వెంకటేశ్వర్లు, పీపీ సురేష్‌లు శాలువా పుష్పగుచ్ఛంతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, రమణ, పీఎల్ వెంకటరెడ్డి తదితరులున్నారు.

మంత్రి పెమ్మసానికి చాంబర్ అధ్యక్షుడు యేల్చూరి అభినందనలు

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, చాంబర్ మాజీ ఉపాధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి, కొనకళ్ళ సత్యం పలువురు నాయకులు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చాంబర్ అధ్యక్షుడిగా ఎన్ని కైన యేల్చూరి ఇతర నాయకులు పుష్పగుచ్ఛంతో పెమ్మసానిని మర్యాద పూర్వకంగా కలుసు కొని కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాపారుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని, తాను ఎప్పుడూ అండగా ఉంటానని పెమ్మసాని తెలిపారు.

తాడిశెట్టి మురళికి పలువురి నూతన సంవత్సర శుభాకాంక్షలు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నగర మాజీ డిప్యూటీ మేయర్, టీడీపీ నేత తాడిశెట్టి మురళికి పలువురు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పట్టాభిపురంలోని కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు అడపా కాశీ, సంబరాసు వాసు, వంజరపు రత్నకుమారి, ఈవీవీ యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి, పలువురు టీడీపీ నాయకులు, మాజీ సర్పంచులు, అభిమానులు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో మురళి రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.


కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు, నేతలు


ఆలపాటిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు పి.భూపతిరావు, ఎ.శివప్రసాద్


కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన యేల్చూరి, వెచ్చా తదితరులు


తాడిశెట్టి మురళికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కూటమి నాయకులు

విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు


కేక్ కట్‌చేసి వేడుకల్లో పాల్గొన్న వీసీ ఆచార్య నాగభూషణ్ తదితరులు

గుంటూరు(విద్య), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ, విజ్ఞాన్స్ జూనియర్ కాలేజీలలోని విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కోటి ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ నూతన టెక్నాలజీలపై అవగాహన పెంచుకున్న విద్యార్థులకు మాత్రమే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలు దక్కుతాయని తెలిపారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, మాజీ డీజీపీ, విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వయిజర్ మాలకొండయ్య, లారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ.శ్రీనివాసబాబు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జే.మోహన్‌రావు పాల్గొన్నారు.

తులసీ గ్రూప్ ఆధ్వర్యంలో...


తులసీ రామచంద్రప్రభుకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రముఖులు

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన ఆంగ్ల సంవత్సరాన్ని స్వాగతిస్తూ తులసీ గ్రూప్ యాజమాన్యం ఆధ్వర్యంలో అరండల్ పేటలోని యోగీ భవన్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. తులసీ గ్రూప్ చైర్మన్ తులసీ రామచంద్రప్రభు, ఎండీ తులసీ యోగీష్‌లు హాజరై భరతమాత చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం రామచంద్రప్రభు మాట్లాడుతూ రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నూతన సంవత్సరం అందరికీ సరికొత్త భవిష్యత్తుని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్యతో పాటు ఉమ్మడి జిల్లా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన తులసీ ప్రభు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిడుగు సుబ్బారావు ఆధ్వర్యంలో కర్రసాము విన్యాసాలు చేసిన విద్యార్థులను ప్రభు అభినందించారు. నూతన సంవత్సర డైరీ, కేలండర్లు ప్రభు చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మలిశెట్టి సుబ్బారావు, కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, వాసు, దాసరి రవి, కంశెట్టి వెంకటేశ్వర రావు, కన్నా మార్కండేయులు, ఉగ్గిరాల అంకమ్మరావు, పసుపులేటి రమణయ్య, షేక్ ఖాశిం, తోటకూర వీరబాబు, శ్రీనివాస మోహన్, దళవాయి సుబ్రమణ్యం, చందు పూర్ణచంద్రరావు, కనకం నరసింహారావు, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్, విష్ణుమొలకుల ప్రసాద్, నాగం అంకమ్మ రావు, తిరుమలశెట్టి రమేష్, చిమటా అశోక్, చిమటా చైతన్య, కేకే నాయుడు, తులసి గ్రూప్ సిబ్బంది, వివిధ పార్టీల నేతలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత్ పొగాకుకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తాం

● బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): భారత పొగాకుకు అంతర్జాతీయంగా బ్రాండ్ ఇమేజ్‌ని తీసుకొస్తామని టుబాకో బోర్డు చైర్మన్ సీహెచ్ యశ్వంత్‌కు మార్ అన్నారు. బుధవారం బోర్డు 49వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన చుట్టుగుంట సెంటర్లోని రైతు విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. చైర్మన్ యశ్వంత్‌కుమార్ మా ట్లాడుతూ గత ఏడాది 830 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి జరిగిందన్నారు. 93,339 మంది రైతులు బోర్డు ద్వారా పొగాకుని అమ్ముకొని లాభాలు గడించారని తెలిపారు. పన్నుల రూపంలో రూ.70 వేల కోట్లు, విదేశీ మారక ద్రవ్యం ద్వారా రూ.1205.89 కోట్లను దేశానికి రాబట్టిందన్నారు. 2019తో పోల్చితే ఎగుమ తులు రెట్టింపు అయ్యాయన్నారు. ఈడీ శ్రీధర్‌బాబు వచ్చే ఏడాది ఘనంగా 50వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకోబోతుందన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ బీసీ నాయకులు

గుంటూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర నాయకులు, పాతగుంటూరుకు చెందిన తోట మణికంఠ, బొల్లారావులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. పొన్నూరు రోడ్డులోని కార్యాలయంలో తూర్పు ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్ సమక్షంలో బుధవారం టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే నసీర్ వారిద్దరికి టీడీపీ కండువాతో పార్టీలో చేర్చుకున్నారు. టీడీపీ నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు, ఐలా శ్రీనివాసరావు, రబ్బాని, హుస్సేన్, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, గాంధీ, శివ, శ్రీనివాసరావు, ధర్మారావు, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరి, రెహమాన్ ఉన్నారు.

అప్పాజోస్యులకు సాహిత్య పాథోనిధి పురస్కారం

గుంటూరు (తూర్పు), జనవరి 1 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కలెక్టర్ బంగ్లా రోడ్ భారతీ విద్యాభవన్ ఆడిటోరియంలో సంస్కృతి సంగీత నృత్య సాహిత్య నాటక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణకు సాహిత్య పాథోనిధి పురస్కార ప్రదాన సభ జరిగింది. సభకు ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా ప్రముఖ సాహితీవేత్తలు అనుమాండ్ల భూమయ్య, కందుకూరి రామకృష్ణసూర్యనారాయణ, సంస్కృతి వ్యవస్థాపకులు నర్రాజు బాలచంద్రరావు, సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ పాల్గొని అజో-విభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు సాహితీవేత్త అప్పాజోస్యుల సత్యనారాయణను జన్మదిన సందర్భంగా సాహిత్య పాథో నిధి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. సభలో కందుకూరి రామకృష్ణసూర్యనారాయణ సమగ్ర సాహిత్య విమర్శ గ్రంథాన్ని ఆవిష్కరించారు. రచయిత అనుమాండ్ల భూమయ్య కావ్యాన్ని సత్యనారాయణకు అంకితమిచ్చారు. సభానంతరం శివధనుర్భంగం సాహితీ రూపకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. నిర్వాహకులు సాహితీవేత్తలను ఘనంగా సత్కరించారు.

షెల్టర్ హోమ్‌లలో కలెక్టర్ సేవా కార్యక్రమాలు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పట్టాభిపురంలోని మాతృశ్రీ పిల్లల షెల్టర్ హోమ్‌ను, అనురాగ్ ఓల్డ్ ఏజ్ హోమ్ అండ్ కేర్ సెంటర్‌ను కలెక్టర్ నాగలక్ష్మి, సంయుక్త కలెక్టర్ భార్గవ తేజతో కలసి సందర్శించి వారికి దుప్పట్లు, దుస్తులు, పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ఖజావలి, గుంటూరు ఆర్‌డీవో కే శ్రీనివాసరావు, గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల తహసీల్దార్లు నగేష్, వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్ విజయ ప్రసాద్ పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ సహా పలువురిపై కేసు

గుంటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని శాంతినగర్ రెండో లైన్‌లో వివాదాస్పదమైన ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నించిన డిప్యూటి మేయర్ డైమండ్‌బాబు సహా మరో నలుగురిపై కేసు నమోదయింది. పట్టాభిపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం శాంతినగర్ రెండో లైన్ లో ఇల్లు తమదంటే తమదని యరమాల విజయ కిరణ్‌బాబు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు వర్గీయులు గొడవపడిన విషయం విదితమే. దీనిపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లో కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే అదే ఇంటిని తిరిగి ఆక్రమించుకునేందుకు డిప్యూటీ మేయర్, మెండూరి వసంత, పతక మూరి వజ్రకుమార్, ఆర్ రాణి, పతకమూరి కిరణ్‌కుమార్ తదితరులు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న విజయ కిరణ్‌బాబు పట్టాభిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు పలు సెక్షన్ల ప్రకారం ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

SANTOOR
సంతూర్
ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
EVENT SPONCERED BY



శ్రీ కుర్రా అప్పారావు గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
గుంటూరులో ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
ఎన్‌టిఆర్ స్టేడియం , బృందావన్ గార్డెన్స్
గుంటూరు
తేది మరియు సమయం : ది. 05-01-2025 ఆదివారం
ఉదయం 9-00 గంటలకు ముగ్గుల పోటీ ప్రారంభమగును.
నిబంధనలు :
❖ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
❖ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
❖ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి
❖ ముగ్గు రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి.
❖ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 90 నిమిషాలు
యవ్వనపు చర్మ రహస్యం



గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తెనాలి కేంద్రాలలో జరుగు ముగ్గుల పోటీలలో
పాల్గొనదలచిన మహిళలు 99854 03281, 99854 11219 నెంబర్లకు
ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు (ఆదివారం మినహా) ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు.

Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా
క్రాఫ్ట్ వారి
పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడతతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రొరదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం
✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి
✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148



గుంటూరు, తెనాలి , నరసరావుపేట, బాపట్ల లలో ముగ్గులపోటీ జరుగు కేంద్రాలు తేది మరియు సమయం వివరములు

గుంటూరు	తెనాలి :	నరసరావుపేట	బాపట్ల :
ఎన్‌టిఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్	శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం, బోస్ రోడ్	యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం, పల్నాడు రోడ్	బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వెనుక రోడ్డు, ఫైర్ స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళేరోడ్డు , బాపట్ల
ది. 05-01-2025 ఆదివారం	ది. 05-01-2025 ఆదివారం	ది. 04-01-2025 శనివారం	ది. 6-01-2025 సోమవారం
ఉదయం 9-00 గంటలకు	ఉదయం 9-00 గంటలకు	ఉదయం 9-00 గంటలకు	ఉదయం 9-00 గంటలకు



విద్యుత్ తీగలే.. పానుపుగా!

పాలకొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ఈ చిత్రం చూస్తే కరెంటు తీగలపై ఓ వ్యక్తి చనిపోయినట్టు ఉంది కదూ..! అయితే అతను చనిపోలేదు.. కరెంటు తీగలపై పడుకున్నాడంతే.. అసలేం జరిగిందంటే.. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం.సింగుపురంలో యజ్జల వెంకన్న అనే యువకుడు డిసెంబరు 31 రాత్రి ఫుల్లుగా మందు తాగి, గ్రామస్థులను హడలెత్తించాడు. వీధుల్లో కనిపించినవారిని ఇష్టమొచ్చినట్టు మాట్లాడాడు. వీధిలో ఉన్న విద్యుత్ స్తంభం ఎక్కేందుకు ప్రయత్నించాడు. దీంతో స్థానికులు ఏబీ స్విచ్‌ను ఆపేసి విద్యుత్ సరఫరా నిలిపేశారు. అయినా.. ఆ యువకుడు ఓ డాబాపై ఎక్కి, అక్కడి నుంచి విద్యుత్ స్తంభం మీదకు చేరాడు. విద్యుత్ తీగలపై విన్యాసాలు చేస్తూ, అక్కడే పడుకున్నాడు. స్థానికులు వెంకన్నను వారించి కిందకు దించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆతర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

200 కోట్లు తాగేశారు!

(మొదటి పేజీ తరువాయి)

ఒకటిన్నర రెట్లు ఎక్కువగా ఒక్కరోజులోనే మద్యం విక్రయాలు జరిగాయి. న్యూఇయర్ ట్రెండ్ బుధవారం కూడా కొనసాగింది. నూతన సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని మద్యం షాపులు, బార్ల లైసెన్సీలు ముందుగానే పెద్దమొత్తంలో మద్యం కొనుగోలు చేశారు. డిసెంబరు 26 నుంచి మూడు రోజులపాటు రోజుకు రూ.130 కోట్ల మద్యం డిపోల (గోడౌన్లు) నుంచి దిగుమతి చేసుకున్నారు. ఆదివారం సెలవు మినహాయిస్తే 30న ఏకంగా రూ.219.43 కోట్ల విలువైన మద్యం కొనుగోలు చేశారు. 31న రూ.112.42 కోట్ల మద్యం కొన్నారు. ఈ రెండు రోజుల్లోనే లైసెన్సీలు ప్రభుత్వం నుంచి 4.08లక్షల కేసుల లిక్కర్, 1.61లక్షల కేసుల బీరు తీసుకున్నారు. ఇందులో 31వ తేదీన 2.5లక్షల కేసుల లిక్కర్, 70వేల కేసుల బీరు అమ్మినట్లు అంచనా. పక్క రాష్ట్రాల నుంచి ఎన్‌డీపీఎల్, రాష్ట్రంలో నాటుసారాపై నియంత్రణ చర్యలు చేపట్టడం కూడా మద్యం అమ్మకాలు పెరగడానికి కారణమయ్యాయి. గతంలో మంచి బ్రాండ్లు దొరకడం లేదని, ధర తక్కువకు వస్తుందని తెలంగాణ, కర్ణాటక నుంచి నూతన సంవత్సర వేడుకలకు భారీగా ఎన్‌డీపీఎల్ తీసుకొచ్చేవారు. కొత్త మద్యం పాలసీలో ధరలు తగ్గడం వల్ల ఎన్‌డీపీఎల్ ప్రభావం కొంతమేర తగ్గింది. ఎక్సైజ్ శాఖ 24గంటల తనిఖీలు చేపట్టడంతో గత రెండు రోజుల్లో ఎన్‌డీపీఎల్ ఇంకా తగ్గింది. ఫలితంగా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు పెరిగాయి.

'పుష్ప' నిర్మాతలను అరెస్టు చేయొద్దు

▸▸ తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటకు సంబంధించిన కేసులో సదరు చిత్ర నిర్మాతలను అరెస్టు చెయ్యవద్దని తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసుతో తమకు సంబంధం లేదని, చిక్కడపల్లి పోలీసులు తమపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని ఆదేశించమని కోరుతూ పుష్ప నిర్మాణ సంస్థ.. మైత్రీ మూవీస్ యజమానులు యలమంచిలి రవిశంకర్, యెర్నేని నవీన్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ కే సుజన ధర్మాసనం ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. తాము అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకున్నప్పటికీ సంధ్య థియేటర్ వద్ద దురదృష్టకర ఘటన జరుగుతుందని తాము ఊహించలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది న్యాయస్థానానికి విన్నవించారు. అలాంటి ఘటన జరగాలనే ఉద్దేశం తమకు లేదని, ఘటన జరగడానికి తాము కారకులం కాదని పేర్కొన్నారు. ఆ నేరాన్ని తమకు ఆపాదించడం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రీమియర్ షో ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరగడానికి అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రభుత్వ అనుమతి కూడా పొందామని తెలిపారు. సినిమా నిర్మాణం వరకే తాము పరిమితమయ్యామని, జరిగిన ఘటనకు తమకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం.. పిటిషనర్లను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులు, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

ఎండీసీకి మస్కా

భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు మింగేశారు

- ▸▸ కానీ, ఎండీసీకి పైసా వాటా ఇవ్వని కడప నేత కంపెనీ
- ▸▸ బెరైటీస్ బెనిఫిసియేషన్‌లో గోల్‌మాల్
- ▸▸ కడప నాయకుడి చీకటి మంత్రాంగం
- ▸▸ ఎండీసీతో 2008లో జాయింట్ వెంచర్
- ▸▸ కానీ, సొంతంగా వ్యాపారం
- ▸▸ 16 ఏళ్లుగా 11 శాతం వాటా ఇవ్వని కంపెనీ
- ▸▸ మరో కంపెనీని ఏర్పాటుచేసి వ్యాపారం
- ▸▸ కాగ్ తప్పుపట్టినా మొద్దునిద్రలో గనులశాఖ

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

బెరైటీస్ దందాలో ఇదో కొత్త కోణం. జాయింట్ వెంచర్ పేరిట సాగుతున్న నయా దోపిడి. ప్రభుత్వ సంస్థను భాగస్వామిగా చేసుకోవడం ద్వారా వచ్చే ప్రత్యేక రాయితీలు, ప్రయోజనాలు పొందుతూ, తిరిగి రూపాయి ఇవ్వకుండా నిలువునా ముంచేస్తున్న దందా ఇది. ఈ విషయాన్ని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) గుర్తించి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. బెరైటీస్ బెనిఫిసియేషన్‌లో చీకటి దందా సాగుతోందని, తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసింది. అయినా గనులశాఖ ఏ చర్యలూ తీసుకోలేదు. ఎందుకంటే ఆయన నాటి గనుల మంత్రికి సన్నిహితుడు. కడప జిల్లా వైసీపీ నేత. జగన్ జమానాలో సహజ వనరుల దోపిడికి పాల్పడిన అనేకమందిపై కూటమిప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. కానీ, ఈ కడప నేత దోపిడి గురించి తెలిసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వాన్ని నిలువునా ముంచుతున్న ఈ నేత వ్యవహారం తెలిసినా అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఇందుకు కారణం ఏమయి ఉంటుంది? వివరాల్లోకి వెళితే..కడప జిల్లాకు చెందిన వైసీపీ నేత ఒకరు బెరైటీస్ వ్యాపారం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థతో (ఏపీఎండీసీ) ఉమ్మడి భాగస్వామి గా (జాయింట్ వెంచర్) 2008లో ప్లాంటు ఏర్పాటు చేశారు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్రానికి వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ నేత ప్లాంట్‌లో ఎండీసీకి 11 శాతం వాటా ఉంది. జాయింట్ వెంచర్ వల్ల ఎండీసీ ఆ కంపెనీకి తక్కువ ధరకే బెరైటీస్‌ను సరఫరా చేస్తోంది. ఇంకా ఇతర సబ్సిడీలు ఆ కంపెనీకి దక్కుతున్నాయి. బెరైటీస్ సరఫరాలో ఈ కంపెనీకి ప్రాధాన్యత కూడా ఉంది. నిబంధనల ప్రకారం ఏటా నిర్దేశించిన వాటా డబ్బు ఎండీసీకి ఆ నేత కంపెనీ జమచేయాలి. కానీ, కంపెనీ ఏర్పాటయిన 2008 నుంచి నేటివరకు ఎండీసీకి వాటా సొమ్ము రూపాయి కూడా రాలేదు. కానీ, ఏటేటా ఆ కంపెనీకి ఎండీసీ నుంచి సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు ఠంచనుగా వెళ్తున్నాయి. ప్రతి నెల సగటున 5-10వేల టన్నుల బెరైటీస్‌ను ఆ ప్లాంటులో బెనిఫిసియేషన్ చేస్తున్నారు.

చీకటి వ్యాపారం

కాగ్ నివేదిక తర్వాత కడప నేత రూటు మార్చారు. సొంతంగా మరో మినరల్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ పేరిట నేరుగా మిల్లుల నుంచి బెరైటీస్ కొనుగోలు చేస్తున్నారు. వాటి ఎండీసీతో భాగస్వామ్యం ఉన్న కంపెనీలో బెనిఫిసియేషన్ చేస్తున్నారు. దీనివల్ల ఎండీసీకి 11 శాతం వాటా ఇవ్వాల్సిన అవసరం లేదన్నది ఆయన వాదన. కానీ, జాయింట్ వెంచర్ ఒప్పందం ప్రకారం, ఆ ప్లాంటు ద్వారా జరిగే ప్రతీ వ్యాపారంలో ఎండీసీకి వాటా ఇచ్చితీరాల్సిందే. ఈ చీకటి వ్యాపారం గురించి గనులశాఖ అధికారులకు తెలిసినా మిన్నకుండిపోయారు. ప్రభుత్వ సంస్థను నిలువునా ముంచేస్తున్నా గనుల శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు? కూటమి ప్రభుత్వంలో కూడా ఆ నేత కంపెనీకి ఎందుకు నోటీసులు ఇవ్వలేకపోతున్నారన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

కాగ్ ప్రశ్నలతో కదలిక

ఎండీసీ ప్రాజెక్టులు, ఆదాయ వ్యయాలు, అప్పులపై జగన్ ప్రభుత్వంలో కాగ్ పరిశీలన చేసినప్పుడు....కీలక విషయాలు వెలుగుచూశాయి. జాయింట్ వెంచర్ వ్యాపారంలో 11 శాతం వాటాగా ఎండీసీకి ఎంత డబ్బు జమ అవుతోంది? గత 16 ఏళ్లలో ఇప్పటిదాకా వచ్చిన మొత్తం ఆదాయం ఎంత? ప్రయోజనాలు, సబ్సిడీల రూపంలో ఆ కంపెనీకి ఎండీసీ ఇచ్చినదెంత? అన్న కీలక ప్రశ్నలపై కాగ్ పరిశీలన జరిపింది. పేరుకే జాయింట్ వెంచర్ ఒప్పందం జరిగిందని, ఇప్పటివరకు ఎండీసీకి 11 శాతం వాటా కింద రూపాయి దక్కలేదని కాగ్ తేల్చింది. అయితే, వాటా సొమ్ము ఇవ్వని అంశాన్ని ఇప్పటి వరకు బోర్డు సమావేశంలో ఎందుకు చర్చించలేదు? ఆ సంస్థకు ఎందుకు నోటీసులు ఇవ్వలేదు? ఇప్పటి వరకు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని ఎందుకు సమీక్షించలేదు? అని కాగ్ ప్రశ్నలు సంధించింది. గనుల శాఖ వద్ద దీనిపై ఒక్క సమాధానమూ లేదు. ఆ కంపెనీ యజమాని వైసీపీ నేత అని, నాటి గనుల మంత్రికి అత్యంత సన్నిహితుడన్న సమాచారం తప్ప మరే వివరణ అధికారులు ఇవ్వలేదు. నాటి మంత్రికి సన్నిహితుడనే కారణంతో అధికారులు ఆ కంపెనీకి ఎలాంటి నోటీసు ఇవ్వలేకపోయారన్నది స్పష్టమవుతోంది.

ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?

జగన్ జమానాలో గనులశాఖ కేంద్రంగా సాగిన దందాలపై కాగ్ దృష్టి సారించింది. ఇసుక, క్వార్ట్జ్, ఇతర ఖనిజాల దోపిడిపై విచారణ చేస్తోంది. గతంలో జరిగిన తప్పులను నివేదించడంతోపాటు వాటికి పరిష్కారాలు కోరుతోంది. కానీ గనుల శాఖ ఈ విషయాన్ని దాచిపెట్టింది. జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు చేసిన నేత 16 ఏళ్లుగా వాటా సొమ్ము ఇవ్వడం లేదన్న అంశాన్నే సర్కారుకు నివేదించలేదు. దీంతో ఈ విషయం ప్రభుత్వ పరిశీలనకు రాకుండాపోయింది. అధికారులు ఈ విషయాన్ని అంత తీవ్రమైనదిగా తీసుకోకపోవడానికి ప్రధాన కారణం ఏమై ఉంటుంది?



ఏపీజేఏసీ అమరావతి డైరీని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, ఆ సంఘం నేతలు

పీఆర్‌సీ కమిషనర్‌ను నియమించండి

▸▸ సీఎంకు ఏపీఎన్‌జీజీవో, ఏపీజేఏసీ అమరావతి నేతల విజ్ఞప్తి



ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి మాట్లాడుతున్న ఏపీఎన్‌జీజీవో నేతలు శివారెడ్డి, విద్యాసాగర్

విజయవాడ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో కూటమి ప్రభుత్వం నూతన ఉత్సాహాన్ని, ఆశలను నింపిందని ఏపీ నాన్ గజిటెడ్, గజిటెడ్ ఉద్యోగుల సంఘం(ఏపీఎన్‌జీజీవో) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. శివారెడ్డి, ఎ. విద్యాసాగర్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ఏపీఎన్‌జీజీవో రాష్ట్ర కార్యవర్గం చంద్రబాబును కలిసింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన సాగర్‌ను చంద్రబాబు అభినందించారు. ఆ తర్వాత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఉద్యోగుల పెండింగ్ డీఏలతో పాటు జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, సరెండ్ లీవ్ బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పీఆర్‌సీ కమిషనర్‌ను నియమించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల పదవీ విరమణ వయసును కూడా 60 నుంచి 62 ఏళ్లకు పొడిగించాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, 2004, సెప్టెంబరు 1కి ముందు నోటిఫికేషన్ మేరకు నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో ఏపీఎన్‌జీజీవో నాయకులు కేఎస్ఎస్ ప్రసాద్, ఎన్. వెంకటేశ్వర్లు, సీహెచ్ మంజుల, అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

పలు డైరీల ఆవిష్కరణ

ఏపీజేఏసీ అమరావతి భాగస్వామ్య సంఘాలైన రెవెన్యూ, కో ఆపరేటివ్, ఆర్టీసీ, రిటైర్డ్ హెడ్మాస్టర్ల సంఘాల డైరీలను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలోని వివిధ భాగస్వామ్య సంఘాల నేతలు బుధవారం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని బొప్పరాజు వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రికి అందజేశారు. 11వ పీఆర్సీలో ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని, 12వ పీఆర్సీ కమిషనర్‌ను వీలైనంత త్వరగా నియమించాలని కోరారు. సీఎంను కలిసిన వారిలో టీవీ ఫణి పేర్రాజు, దామోదరరావు, కె. సంగీతరావు, పీవీ రమణ, జనకుల శ్రీనివాసరావు, వీవీ మురళీకృష్ణ నాయుడు, నాగరాజు, పాలె లక్ష్మీ, పొన్నూరు విజయలక్ష్మి తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఏపీపీటీడీ ఎన్ఎంయూ సంఘం క్యాలండర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. బుధవారం ఏపీపీటీడీ అగ్రనేతలు పీవీ రమణారెడ్డి, కోశాధికారి పీవీవీ మోహన్‌లు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

పాత పింఛను ఇవ్వండి: సీపీఎస్ఈఏ

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 4 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులలో భరోసా నింపేలా పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఏపీసీపీఎస్ ఉద్యోగుల సంఘం(ఏపీసీపీఎస్ఈఏ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, కరిమి రాజేశ్వరరావులు బుధవారం ఓ ప్రకటనలో ముఖ్యమంత్రిని కోరారు. గత పీఆర్‌సీ బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల హెల్త్‌కార్డు కంటే కూడా ఆరోగ్య శ్రీ కార్డులు బాగా పనిచేస్తున్నాయని, తక్షణం నగదు రహిత హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

నేడే షూటింగ్ ప్రారంభం




మహేశ్‌బాబు కథానాయకుడిగా దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. వర్కింగ్ టైటిల్ 'ఎస్ఎస్ఎమ్‌బీ29'. దుర్గాఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో యాక్షన్ అడ్వెంచర్‌గా భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ చిత్రం ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా అని సినీ అభిమానులంతా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఎట్టకేలకు వారి నిరీక్షణకు తెరపడేలా ఉంది. నేడే ఈ సినిమాను హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ప్రారంభించనున్నట్లు తెలిసింది. కాగా, ఈ సినిమాకు 'గరుడ' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు టాక్. దాదాపు రూ.వెయ్యి కోట్లతో రెండు భాగాలుగా తెరకెక్కించే ఈ చిత్రంలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రాని ఎంపిక చేసినట్లు వార్తలొచ్చాయి. మొదటి భాగాన్ని 2027లో.. రెండవ భాగాన్ని 2029లో విడుదల చేయడానికి చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.


కేన్సర్ నుంచి కోలుకున్నా..




కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ తన ఆరోగ్యం గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ప్రస్తుతం అమెరికాలో చికిత్స తీసుకుంటున్న ఆయన.. కేన్సర్ నుంచి కోలుకున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. "కేన్సర్ సోకిందని తెలిస్తే ఎవరికైనా భయం సహజం. ఆ భయం నా నుంచి దూరం చేసేందుకు నా భార్య గీత, అభిమానులు అందించిన సహకారం మరువలేనిది. వారందరికీ రుణపడి ఉంటాను. చేతిలో ఉన్న సినిమాలు పూర్తిచేయడానికి చాలా కష్టపడ్డాను. ఓ వైపు కీమోథెరపీ చేయించుకుంటూనే '45' సినిమా షూటింగ్‌ను పూర్తి చేశాను. నా ఆరోగ్యం విషయంలో వైద్యులు అందించిన సహకారం మరువలేనిది. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు. శివన్న భార్య గీత మాట్లాడుతూ "నా భర్త కేన్సర్‌ను జయించడం ఎంతో సంతోషాన్నిస్తోంది. ఆయన్ని అభిమానించే వారందరికీ ఇది తీపి కబురులాంటిది. త్వరలోనే కర్ణాటకకు తిరిగి వస్తాం" అని అన్నారు.

న్యూ ఇయర్.. న్యూ లుక్స్!







కొత్త సంవత్సరం ఆరంభమైంది. తెలుగు చిత్ర పరిశ్రమలో కొత్త ఆశలు, అంచనాలు కూడా మొదలయ్యాయి. ఇక సంవత్సరం తొలి రోజున కొత్త పోస్టర్లు, కొత్త లుక్స్ సందడి చేశాయి. చాలా రోజుల తర్వాత మళ్లీ పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' చిత్రం కోసం 'మాట వినాలి' అంటూ ఓ పాట పాడారు. ఈ పాటను ఈ నెల 6న విడుదల చేస్తామంటూ చిత్ర నిర్మాణ సంస్థ ప్రత్యేక పోస్టర్ విడుదల చేసింది. అలాగే 'గేమ్ ఛేంజర్' సినిమాలో రామ్‌చరణ్, కియారా ఉన్న కొత్త స్టిల్‌ను విడుదల చేశారు. రామ్ పోతినేని, భాగ్యశ్రీ కలసి నటిస్తున్న చిత్రంలోని హీరో హీరోయిన్ల ఫస్ట్ లుక్‌ను మైత్రీ మూవీస్ రిలీజ్ చేసింది. అలాగే నితిన్ నటిస్తున్న 'రాబిన్‌హుడ్', నాని నటిస్తున్న 'హిట్ 3', సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న 'జాక్' సినిమాల కొత్త స్టిల్స్ విడుదలయ్యాయి.









కీరవాణి గీతం.. ఇళయరాజా సంగీతం




రూపేష్ హీరోగా, రాజేంద్రప్రసాద్, అర్చన జంటగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'షష్టిపూర్తి'. ఇందులో ఆకాంక్ష సింగ్ కథానాయిక. ఈ సినిమా కోసం సంగీత దర్శకుడు కీరవాణి 'ఏదో ఏ జన్మలోదో ఈ పరిచయం' అంటూ ఓ పాటను రాయడం ఒక విశేషమైతే, ఇళయరాజా ఈ పాటకు స్వరపరచడం మరో విశేషం. ఇప్పటివరకూ 60కి పైగా పాటలను కీరవాణి రాసినా, ఇళయరాజా బాణీకి ఆయన పాట రాయడం ఇదే ప్రథమమని చిత్ర దర్శకుడు పవన్ ప్రభ చెప్పారు. చిత్రం షూటింగ్ పూర్తయి, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని, త్వరలో సినిమాను విడుదల చేస్తామనీ నిర్మాత రూపేశ్ చౌదరి చెప్పారు.

ఆసక్తి రేకెత్తించేలా...



రాజ్‌తరుణ్, రాశి సింగ్ నటిస్తున్న చిత్రం 'పాంచ్ మినార్'. బ్రహ్మాజీ, అజయ్ ఘోష్, శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రామ్ కడుముల దర్శకత్వంలో మాధవి, ఎమ్.ఎస్.ఎమ్.రెడ్డి నిర్మిస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. కార్ టాప్‌పై రిలాక్స్ అవుతున్నట్లు ఉన్న రాజ్‌తరుణ్ ట్రెండీ లుక్.. సూట్ కేస్‌లోని డబ్బులు గాల్లోకి ఎగరడం సినిమాపై ఆసక్తిని రేకెత్తించేలా ఉన్నాయి.

గాంధీ బాటలో నడిచే బాలిక కథ



దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. సుకుమార్ సతీమణి సబితా సమర్పకురాలిగా నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, శేష సింధూరావు నిర్మించారు. ఈ నెల 24న చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మాట్లాడుతూ "గాంధీ సిద్ధాంతాల్ని ఆదర్శంగా తీసుకుని.. ఆయన బాటలో నడిచే ఓ పదమూడేళ్ల బాలిక కథ ఈ చిత్రం. తన పుట్టిన ఊరిని కాపాడుకోవడం కోసం ఈ బాలిక ఏం చేసిందనేది ఆసక్తికరంగా ఉంటుంది. ఈ సందేశాత్మక చిత్రం అందరి హృదయాలను కదిలిస్తుంది" అని చెప్పారు. కాగా, ఈ సినిమా ఇప్పటికే పలు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో పురస్కారాలు కైవసం చేసుకుంది. అలాగే, బాల నటిగా సుకృతి వేణి అవార్డు దక్కించుకోవడం విశేషం.

తెరపైకి ఒగ్గు కళ



తెలంగాణ జానపద కళా రూపం ఒగ్గు కళాకారుల జీవితాలు, వారి సంస్కృతి నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం 'బ్రహ్మాండ'. ఆమని, బలగం జయరాం, కొమరక్క, బన్నీ ప్రధాన తారాగణం. రాంబాబు దర్శకత్వంలో దాసరి సురేశ్ నిర్మిస్తున్నారు. ఇటీవలే చిత్రీకరణ పూర్తయిందని, ఈనెల చివరి వారంలో 'బ్రహ్మాండ' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని దర్శక నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: వరికుప్పల యాదగిరి

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 98484 11050 99854 03281



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బూర్ల రామాంజనేయులు దంపతులు

నూతన ఏడాదిలో మరిన్ని సంక్షేమ పథకాలు

● ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు(తూర్పు), జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన ఏడాదిలో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకువస్తుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. స్థానిక విద్యానగర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతం ఆయన మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రజలు సుఖ, సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇచ్చిన హామీల మేరకు అన్నకాంటీన్లు, స్కిల్ డెవలప్‌మెంటర్ సెంటర్ల ఏర్పాటు, పింఛన్ల పెంపుదల, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నెరవేర్చామని గుర్తుచేశారు. మిగిలిన హామీలను త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు భీమినేని వందనాదేవి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నూతన ఔషధ ఆవిష్కరణలో మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్స్‌ది కీలక పాత్ర



మిషన్ లెర్నింగ్ అప్లికేషన్స్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాదెండ్ల రామారావు

తాడికొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన ఔషధ ఆవిష్కరణలో మెషిన్ లెర్నింగ్ అప్లికేషన్స్ కీలక పాత్ర వహిస్తుందని లాం చలపతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చలపతి ఫార్మసీ కళాశాలలోని ఫార్మసీ ప్రాక్టీస్, ఫార్మకాలజీ విభాగాలు సంయుక్తంగా జనవరి 6న మిషన్ లెర్నింగ్ అప్లికేషన్స్ ఇన్ ఫార్మసీ అండ్ డ్రగ్ డెవలప్‌మెంట్ అనే అంశంపై ఒక్కరోజు వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిషన్ లెర్నింగ్ ఫార్మసీ, డ్రగ్ డెవలప్‌మెంట్ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులను తెస్తుందన్నారు. దీనిద్వారా ఔషధ అభివృద్ధి, రోగుల వ్యక్తిగత అవసరాలను తీర్చడంలో ప్రధానపాత్ర పోషిస్తుందని తెలిపారు. వర్క్‌షాప్‌లో పాల్గొనే ఫార్మసీ విద్యార్థులు ముందుగా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.

సంక్రాంతి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



సంక్రాంతి సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు

దుగ్గిరాల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలో దోస్త్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల బ్రోచర్‌ను బుధవారం ఆవిష్కరించారు. భావితరాలు సంప్రదాయాలను కొనసాగించేలా నిర్వహించనున్న సంబరాల బ్రోచర్‌ను తహసీల్దార్ ఐ.సునీత, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. 12వ తేదీ తొలిరోజున విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. 13న భోగిమంటలు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు, హరిదాసు కీర్తనలు జరుగుతాయి. స్థానిక డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయాన్నే ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలైన మహిళలకు బహుమతులు అందించనున్నట్లు దోస్త్ కుటుంబసభ్యులు జంపాల సుబ్బారావు, గద్దె శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ కుషీబాయి, గద్దె అనసూయావతి, టీడీపీ నాయకులు గూడూరు వెంకట్రావు, వల్లూరు నరసింహారావు, ఉన్నం బాబూరావు, దేవరపల్లి చంటి, పసుపులేటి రవియాదవ్, పాల బాబు, బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి చుండూరు ఉమామహేశ్వరరావు, కొత్త గిరిధరరావు, హర్ష, కొండపనేని రవీంద్ర, నిమ్మగడ్డ నాని, ఆర్‌వి త్రివేణి తదతరులు పాల్గొన్నారు

పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి

వట్టిచెరుకూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాలయంలో మండల గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల నూతన మండల సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా ముట్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఈ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడిగా వట్టిచెరుకూరు కార్యదర్శి డీ సాంబశివరావు, కోశాధికారిగా లేమల్లెపాడు కార్యదర్శి ఎం శ్రీనివాసరెడ్డితో పాటు కార్యవర్గసభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు. సంఘ గౌరవ అధ్యక్షుడిగా ఎంపీడీవో రమేష్‌బాబు వ్యవహరిస్తారని ఈవోపీఆర్‌డీ వీ జ్యోతి వెల్లడించారు.

గోతాల షెడ్డు దగ్ధం

వట్టిచెరుకూరు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పుల్లగుడిగుంట గ్రామంలో వివిధ రకాల గోతాలను కుట్టుకుంటూ వాటిని అమ్ముకొని జీవిస్తున్న దుర్గానాయక్‌కు చెందిన గోతాలు నిల్వ ఉన్న షెడ్డు మంగళవారం రాత్రి 1:30 గంటల సమయంలో దగ్ధ మైంది. నూతన సంవత్సరం సందర్భంగా కాల్చిన బాణ సంచా వల్లే ఈ ప్రమాదం సంభవించినట్టు స్థానికులు భావిస్తున్నారు. దుర్గానాయక్‌కు గ్రామానికి చెందిన యంపరాల కిషోర్, మన్నవ గోపీ, ముప్పరాజు శేషగిరితో పాటు మరికొందరు రూ.10వేల నగదు, 25కేజీల బియ్యాన్ని అందజేశారు.



దగ్ధమైన గోతాల షెడ్డు

ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

మంగళగిరి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. గర్భగుడి నుంచి గాలిగోపురం వెలుపలి వరకు భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని స్వామివారిని వేడుకున్నారు.



తాడేపల్లి: టీడీపీ మండల కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న పార్టీ నాయకులు



తాడేపల్లి: టీడీపీ పట్టణ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

తాడేపల్లిలో...

తాడేపల్లి / తాడేపల్లి టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణం, మండలంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు అమరా సుబ్బారావు, వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అమరా సుబ్బారావు మాట్లాడుతూ కూటమి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతిపథంలో పయనిస్తుందన్నారు. మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలు రాష్ట్ర వ్యాప్తంగా పరిష్కారమవుతున్నాయని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నారన్నారు. పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ నారా లోకేశ్ రాకతో అభివృద్ధిలో మంగళగిరి రాష్ట్రంలోనే ముందంజలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో మంగళగిరికి ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. తొలుత నేతలు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి కొల్లి శేష, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బొర్రా కృష్ణవందన, దొప్పలపూడి జ్యోతిబసు, కానుగోలు కోటేశ్వరరావు, కాసరగడ్డ శ్రీనివాసరావు, అరవపల్లి శ్రీనివాస్, కంచర్ల రంగారావు, పఠాన్ జానీఖాన్, దాసెట్టి అరుణ, మహేంద్ర, దారా దాసు, అంజిరెడ్డి, కొయ్యగూర మహాలక్ష్మి, నిర్మల, నాగుల్‌మీరావలి, చాంద్‌బాషా, అన్నెం కుసుమ, కంచర్ల శివప్రసాద్, బెజ్జం రామకృష్ణ, మహిళానేతలు, జనసేన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు గ్రామ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వర్గీయ ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకుడు కాట్రగడ్డ మధు, ఈపూరి కోటయ్య, సురేష్, అబ్రహాం, శంకరశెట్టి పిచ్చయ్య, నాగూర్‌వలి, కామినేని సాంబశివరావు, కత్తిక శ్రీరాములు, కోటేశ్వరరావు, ఇమాంసా, సాంబశివరావు, శెట్టి వెంకన్న, పుట్టా దామోదర్, జోసఫ్, చిన్ని రూతు, తంబి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాల ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ జబీన్, పాల్గొన్న అధికారులు

దుగ్గిరాల మండలంలో..

దుగ్గిరాల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు పాలనలో ప్రజలందరి ఆకాంక్షలు నెరవేరేలా 2025 నూతన సంవత్సరం కొనసాగాలని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఎంపీపీ కట్ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు చిలువూరు రోజమరియమ్మ, ఎంపీడీవో అడిగొప్పుల శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ చంద్రమోహన్, ఈవోపీఆర్డీ జవహర్, ఏఈలు సుబ్బారావు, కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్, సాదిక్‌లకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెదనందిపాడు మండలంలో..

పెదనందిపాడు, జనవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునుంచే పలు దేవాలయాలు, చర్చిలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు వేదాశీర్వచనాలు అందజేశారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. పలుచోట్ల యువకులు పెద్దఎత్తున బాణసంచా కాల్చి, కేక్‌లను కట్‌చేసి పంచిపెట్టారు.

కాకుమాను మండలంలో..

కాకుమాను, జనవరి 1: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి 12 గంటలకు వేడుకలను నిర్వహించారు. యువకులు బాణ సంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. వాడవాడలా వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు పలు రకాల రంగువల్లులను తమ గృహాల ముందు తీర్చిదిద్దారు. బుధవారం ఉదయం నుంచి టీడీపీ కాకుమాను మండలపార్టీ కార్యాలయానికి సందర్శకుల రాక ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలు

తాడికొండ, జనవరి 1(ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. 2025కు స్వాగతం పలుకుతూ మహిళలు ఇళ్లముందు ముగ్గులు అలంకరించారు. యువకులు మిఠాయిలు పంచి, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. గ్రామాల్లో పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తన కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్‌ను నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసులు, రెవెన్యూ, విద్యాశాఖ, మండల పరిషత్ అధికారులు ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాడికొండ మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కేక్ కట్ చేశారు. రెవెన్యూ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సమతావాణి కేక్ కట్ చేశారు. కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



పోలీసుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



ఎమ్మెల్యే రామాంజనేయులుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కాకుమాను టీడీపీ మండల నాయకులు

ఎమ్మెల్యేకి టీడీపీ నాయకుల శుభాకాంక్షలు

కాకుమాను, జనవరి 1(ఆంధ్రజ్యోతి): ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులును బుధవారం గుంటూరులోని ఆయన నివాసానికి వెళ్లి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు మంచి జరగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్‌చౌదరి, మాజీ ఎంపీపీ రాంగోపాల్, కొల్లా వీరయ్య చౌదరి, నల్లమోతు పూర్ణచంద్రరావు, నక్కల అగస్టీన్, నన్నపనేని ప్రేమ్‌చంద్, ప్యారీజాన్, బోడపాటి ప్రసాద్, పెద్ది రవీంద్ర తదితరులు ఉన్నారు.

పశ్చిమ డెల్టాకాల్వకు 1416 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, జనవరి 1(ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టా కాల్వకు 1416 క్యూసెక్కుల సాగునీటిని బుధవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి రేపల్లెకాల్వకు 168 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 180, నిజాంపట్నంకాల్వకు 34, కొమ్మమూరు కాల్వకు 840 క్యూసెక్కులు, విడుదల చేస్తున్నారు.

830 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జనవరి 1: స్థానిక పసుపు మార్కెట్‌యార్డులో బుధవారం జరిగిన వేలంలో 830 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు ఒకే ధరలు పలకగా క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,000, గరిష్ఠధర రూ.12,500, మోడల్‌ధర రూ.11,350 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.9,711, గరిష్ఠధర రూ.11,400, మోడల్‌ధర రూ.11,280 పలికాయి.

జనవరి 1 ఆదివాసులకు చీకటి దినం

తాడేపల్లి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జార్ఖండ్‌లోని ఖర్‌సావాన్ వద్ద ఆదివాసులపై పోలీసులు జరిపిన కాల్పుల ఘటన చాలా బాధాకరమని బీజేపీ నాయకులు, ఆదివాసీ మేధావుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అనుముల వంశీకృష్ణ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 1948 జనవరి 1న జార్ఖండ్‌లోని ఖర్‌సావాన్ వద్ద జరిగిన పోలీసు కాల్పుల్లో లెక్కకు అందనంత మంది ఆదివాసులు చనిపోయారన్నారు. ఖర్‌సావాన్ సంతలో దాదాపు 50 వేల మంది ఆదివాసులపై ఒరిస్సా మిలటరీ కాల్పులు జరిపి వేలాదిమందిని పొట్టనబెట్టుకుందన్నారు. ఆ ప్రాంత ఆదివాసులు జనవరి 1 నూతన సంవత్సర వేడుకలు జరుపుకోకుండా ఘటనా స్థలం వద్ద ప్రతియేటా మృతులకు నివాళులర్పించి నిరసన తెలుపుతున్నారని వంశీకృష్ణ పేర్కొన్నారు.

ఒరిజినల్ స్టాంపులు పోయినవి
మాడుగుల సుందరరావు
S/o అచ్చయ్య, పాలపర్రు గ్రామం,
పెదనందిపాడు మండలం, గుంటూరు జిల్లా
వీరికి పెదనందిపాడు జిరాయితిలో సర్వే నెం.
317-3ఎ కు చెందిన 0.85 సెంట్లు భూమికి
సంబంధించిన 1564/2005 నెంబర్ గల
ఒరిజినల్ స్టాంపులు 27/12/2024 నాడు.
కాకుమాను సెంటర్‌లో జిరాక్స్‌లు కోసం
వెళ్ళినపుడు పోయినవి దొరికినవారు
ఈ క్రింది నంబర్‌కి తెలుపగలరు.
9121383419

SANTOOR
సంతూర్
ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
EVENT SPONCERED BY

శ్రీ కుర్రా అప్పారావు గారు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు
గుంటూరులో ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
ఎన్‌టిఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్
గుంటూరు
తేది మరియు సమయం : ది. 05-01-2025 ఆదివారం
ఉదయం 9-00 గంటలకు ముగ్గుల పోటీ ప్రారంభమగును.
నిబంధనలు :
◆ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
◆ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
◆ ఎన్ని చుక్కులు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి
◆ ముగ్గు రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి.
◆ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 90 నిమిషాలు
యవ్వనపు చర్మ రహస్యం
SANTOOR Skin Moisturising Sandal & Turmeric
గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తెనాలి కేంద్రాలలో జరుగు ముగ్గుల పోటీలలో
పాల్గొనదలచిన మహిళలు 99854 03281, 99854 11219 నెంబర్లకు
ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు (ఆదివారం మినహా) ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు.

Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడలతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారదోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు.
ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148

గుంటూరు, తెనాలి , నరసరావుపేట, బాపట్ల లలో ముగ్గులపోటీ జరుగు కేంద్రాలు తేది మరియు సమయం వివరములు

గుంటూరు	తెనాలి :	నరసరావుపేట	బాపట్ల :
ఎన్‌టిఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్	శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం, బోస్ రోడ్	యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం, పల్నాడు రోడ్	బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వెనుక రోడ్డు, ఫైర్ స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళేరోడ్డు , బాపట్ల
ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 04-01-2025 శనివారం ఉదయం 9-00 గంటలకు	ది. 6-01-2025 సోమవారం ఉదయం 9-00 గంటలకు

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు

తెనాలి క్రైం, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ వి.మల్లికార్జునరావు బుధవారం తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం రాత్రి 11.30 సమయంలో స్థానిక రామలింగేశ్వరపేట పాతడిపో ప్రాంతంలో నిఘాలో ఉన్న వన్‌టౌన్ కానిస్టేబుల్ చిరంజీవిపై గతంలో గంజాయి అమ్మకాల కేసులో నిందితులుగా ఉన్న నీలం లీలాసాయితేజ (21), తండ్రికొడుకులు నాగరాజురెడ్డి (52), సనిగెళ్ళ సుభాష్‌రెడ్డి (23), సనిగెళ్ళ సుభాష్‌రెడ్డి, కిట్టు (22) దూషించడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం

తెనాలి అర్బన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలు నూతన సంవత్సరానికి ఆనందోత్సాహాలతో స్వాగతం పలికారు. చర్చిలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. సబ్‌కలెక్టర్ సంజన సింహాను రెవె న్యూ యంత్రాంగం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోగినేని ఉమ కొత్తపేటలోని ఆస్పత్రిలో కేక్ కట్ చేశారు. న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, గుమ్మడి రమేష్, ఈదర పూర్ణచంద్, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు శుభాకాంక్షలు అందించారు. రూరల్ మండలం నందివెలుగు జాషువానగర్ ఇమ్మానియేలు ప్రార్థనా గోపురంలో బిషప్ భానుప్రసాద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఐతానగర్ రక్షణ సైన్యం ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. మైకా చర్చిలో క్యాలెండర్ ఆవిష్కరించారు. అక్కిదాసు కిరణ్‌కుమార్, పాముల రవికుమారి, జస్టిస్ అనూష, తదితరులు పాల్గొన్నారు. చెంచుపేట నిత్యసహాయ మాత మందిరంలో జోసఫ్, విజయ్‌కుమార్, జోషి, బాలశౌరి సందేశం ఇచ్చారు. టౌన్ చర్చిలో పాస్టర్ యేసురత్నం, సాల్మన్‌రాజు, లెనిన్‌బాబు, ప్రకాష్‌బాబు, ఆరాధన నిర్వహించారు. రైతు సంఘం క్యాలెండర్‌ను సబ్ కలెక్టర్ సంజన ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాబుప్రసాద్, ములకా శివసాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇస్లాంపేటలో యేసయ్య ప్రార్థనా కొండ చర్చిలో బ్రదర్ ఆనందన్న సందేశం ఇచ్చారు. శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు దంపతులను శిల్పులు, వర్కర్లు సన్మానించారు.

మంత్రి మనోహర్ దంపతులకు సత్కారం

తెనాలి రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని మంత్రి నాదెండ్ల మనోహర్, మనోహరం దంపతులను జనసేన పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయానికి పెద్దసంఖ్యలో వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు మనోహర్ దంపతులను కలిసి శుభాకాంక్షలు తెలిపి గజమాలలతో సత్కరించారు.



నూతన సంవత్సర వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

తెనాలి రూరల్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం వైపుగా దూసుకుపోతోందని మాజీమంత్రి, కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన వేడుకల్లో ఆలపాటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు ఆయనను కలిసి గజమాల వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

● తెనాలి, మారీసుపేట: స్థానిక గాంధీ చౌక్‌లో తెనాలి డివిజన్ భవన నిర్మాణ తాపీ వర్కర్స్ యూనియన్ సభ్యులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. బుధవారం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ పకీర్ అహ్మద్, రెడ్డిరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు షేక్ హుస్సేన్ వలి పాల్గొని నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

● తెనాలి రూరల్: నియోజవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజల పక్షాన పోరాడతానని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. బుధవారం పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పంచాయతీ కార్మికులను తొలగించటం అన్యాయం: దండా

చేబ్రోలు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు ముగిసిందని పంచాయతీ కార్మికులను విధుల నుంచి తొలగించటం అన్యాయమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం చేబ్రోలు పంచాయతీ అధికారులకు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ 12మంది పారిశుధ్య కార్మికులను విధులకు హాజరు కావొద్దంటూ నిలిపివేయటం సరికాదన్నారు. తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. పంచాయతీ కార్మికులకు టెండర్ విధానాన్ని రద్దు చే యాలని రాజకీయ వేధింపులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి చింతల శ్రీనివాసరావు, సీఐటీయూ మండల కార్యదర్శి సీహెచ్ హనుమంతరావు పాల్గొన్నారు.

భీమాకోరేగావ్ మృతులకు నివాళి

పొన్నూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో భీమా కోరేగావ్ మృతవీరులకు దళిత ప్రజాసంఘాల నాయకులు నివాళులు అర్పించారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహం నుంచి పూలే విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ టీ రాజారావు, మనవ హక్కుల వేదిక, జిల్లా కార్యదర్శి జీఎస్ రాయల్, ఆకురాతి మురళికృష్ణ, తోడేటి శ్రీనివాస్, మన్నం కిషోర్, బలగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నూతన వంగడాలతో అధిక దిగుబడులు

పొన్నూరు టౌన్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నిడుబ్రోలులో సాగుచేసిన నూతన వరి వంగడాలతో అధిక దిగుబడులు వస్తున్నాయని లాంఫాం శాస్త్రవేత్త వెంకటలక్ష్మి అన్నారు. నిడుబ్రోలులో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పరిశోధనా రకాలైన ఆర్జీఎల్ 7034 ఆర్జీఎల్ 7039 వరి రకాలు నన్నపనేని శివరామకృష్ణ సాగుచేశారు. ఈ పంట పొలాల్లో పంట కోత ప్రయోగం నిర్వహించడం ద్వారా 30 నుంచి 36 బస్తాల దిగుబడి వస్తుందని గుర్తించారు. ఈ రకం విత్తనాలు అగ్గి తెగులు పాముపొడ తెగులు, సుడిదోమను తట్టుకునే రకాలుగా గుర్తించామన్నారు. 140నుంచి 145 రోజుల కాల పరిమితితో పంట దిగుబడులు వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏవో డేగల వెంకటరామయ్య పాల్గొన్నారు.


మంత్రి మనోహర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు, ఎస్పీ సతీష్‌కుమార్, డీఎస్పీ జనార్ధనరావు, జేసీ భార్గవ్ తేజ, సబ్ కలెక్టర్ సంజన సింహ

విజయవాడ-గుంటూరు నగరాలకు దీటుగా నియోజకవర్గం అభివృద్ధి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి, మారీసుపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): విజయవాడ గుంటూరు నగరాలకు దీటుగా తెనాలి నియోజవర్గాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి నూతన సంవత్సరంలో మరింతగా కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి రాష్ట్రంలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలతో అండగా నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో తెనాలి నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చెందిన నగరాలకు దీటుగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, రాజకీయ నాయకులు మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు, పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కె నాగలక్ష్మి, ఎస్పీ సతీష్‌కుమార్, జేసీ భార్గవ్ తేజ, సబ్ కలెక్టర్ సంజనసింహ, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల కూటమి నాయకులు మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు


కేకును కోస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్, పార్టీ నాయకులు

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జనవరి1: పొన్నూరు - చేబ్రోలు మండలాల్లో 2025 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ నూతన సంవత్సర వేడుకలు అట్టహాసంగా జరిగాయి. నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో సర్వత్రా వేడుకలు జరిగాయి. మండల పరిధిలోని చింతలపూడిలో కోలాహల వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్వగృహం వద్ద వేకువ జాము నుంచే హడావుడి ప్రారంభమైంది. పొన్నూరు - గుంటూరు ప్రతిపాడు, బాపట్ల తదితర ప్రాంతాలకు చెందిన అభిమానులు, నాయకులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చి నరేంద్ర కుమార్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బందితో తరలివచ్చి నరేంద్ర కుమార్‌తో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రాంతాలకు చెందిన అభిమానులు భారీ గజమాలలతో నరేంద్ర కుమార్‌ను సత్కరించారు. భారీ కేకులు కోసి సంబరాలు నిర్వహించారు. బాణ సంచా పేలుళ్లతో చింతలపూడి వీధులు మారుమోగాయి. పలు ఆలయాలకు చెందిన వేద పండితులు అర్చక స్వాములు నరేంద్రకుమార్, జ్యోతిర్మయి దంపతులకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. పలు స్వచ్ఛంద సంస్థలకు చెందిన క్యాలెండర్లను నరేంద్రకుమార్ ఆవిష్కరించారు. పొన్నూరు పట్టణంలోని వికలాంగుల సంక్షేమ సంఘం, మర్చంట్ అసోసియేషన్, కూరగాయల వర్తక సంఘం, ఆర్యవైశ్య సంఘం, ఆటోనగర్ అసోసియేషన్ వంటి సంస్థలు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. సంగం డెయిరీ ఎండీ పి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సంగం ఉద్యోగులు నూతన సంవత్సర వేడుకలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అర్బన్, రూరల్ పోలీస్ స్టేషన్లలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. అర్బన్ రూరల్, పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

వీరవల్లి మురళి శుభాకాంక్షలు

చేబ్రోలు: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌కు అంగలకుదురు గణేష్ యూత్ కన్వీనర్, టీడీపీ నేత వీరవల్లి మురళి బుధవారం శుభాకాంక్షలు తెలిపారు. ధూళిపాళ్ళను దుశ్శాలవాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ఆయన వెంట అంగలకుదురు గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, గణేష్ యూత్ నాయకులు ఉన్నారు.

కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం

● నూతన సంవత్సర వేడుకల్లో వీరవల్లి మురళి


యూనియన్ నాయకులతో కలసి కేక్‌ను కట్ చేస్తున్న వీరవల్లి మురళి, నాగభూషణం తదితరులు

తెనాలి, మారీసుపేట, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో కార్మికులను కోలుకోలేని దెబ్బకొట్టి సంక్షేమ ప్రభుత్వమంటూ జగన్ మోహన్‌రెడ్డి నిలువునా ముంచాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికుల సంక్షేమానికి పాటుబడుతుందని ఏపీఎస్ ఆర్‌టీసీ కార్మిక పరిషత్ జిల్లా గౌరవాధ్యక్షుడు, టీడీపీ సీనియర్ నాయకుడు వీరవల్లి మురళి అన్నారు. బుధవారం ఏపీఎస్ ఆర్‌టీసీ జిల్లా కార్మిక పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని అంగకుదురులో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వీరవల్లి మురళి పాల్గొని కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులంతా సంఘటితంగా ఉంటూ యూనియన్ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. తొలుత ఆర్‌టీసీ కార్మిక పరిషత్ నాయకులు, పట్టణ తెలుగునాడు యూనియన్ నాయకులు గజమాలలతో వేసి దుశ్శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్మిక పరిషత్ నాయకులు మండవ రాజేష్, ఆరేమండ ఈశ్వరచంద్, నాగభూషణం, గురువయ్య, ఆటోయూనియన్ నాయకులు సుభాని, శ్రీను, ఆటోరాజు, గణేష్‌యూత్ నాయకులు బొద్దులూరి వేణు, మన్నెం వాసుదేవరావు, ఎల్‌ఎంఎల్ ఖాదర్, నిజాం, సలాం, నవీన్ గొల్లపూడి సాయి గిరి పాల్గొన్నారు.


కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొల్లిపర టీడీపీ నాయకులు

కేంద్ర మంత్రి పెమ్మసానికి నేతల శుభాకాంక్షలు

కొల్లిపర, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొల్లిపర మండల టీడీపీ నాయకులు బుధవారం కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గుంటూరులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కూడా మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రశేఖర్‌ను, ఆలపాటిని కలిసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, దుగ్గిరాల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, నాయకులు ఆళ్ళ సురేష్‌రెడ్డి, విప్పల రమేష్‌రెడ్డి, ఆళ్ళ సత్యనారాయణరెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, మేదరమెట్ల శ్రీనివాసరావు తదితరులున్నారు.

● కొల్లిపర: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం పంచాయతీ, తహసీల్దార్, పోలీసుస్టేషన్, సామాజిక ఆరోగ్య కేంద్రం కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సిద్ధార్థ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎస్ఐ కోటేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ భార్గవ్, పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆలయాల్లో నూతన సంవత్సర వేడుకలు


ప్రత్యేక అలంకరణలో సంతాన వేణుగోపాల స్వామి

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), జనవరి 1 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఈ పూజలు నిర్వహించారు. పట్టణంలోని వీరాంజనేయస్వామి ఆలయం, సహస్ర లింగేశ్వర స్వామి ఆలయం. సాక్షి భావనారాయణ స్వామి ఆలయంతోపాటు మండల పరిధిలోని చింతలపూడి రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైష్ణవాలయాల్లో తిరుప్పావై పఠించారు. చేబ్రోలు మండలంలోని నాగేశ్వరస్వామి ఆలయం శలపాడు వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.


ప్రథమ వర్ధంతి
మహోన్నతమైన వ్యక్తిత్వంతో పలువురి మన్ననలు పొందిన ఆదర్శమూర్తిగా ఆత్మీయతానురాగాలతో, ఉన్నత విలువలతో అహర్నిశలు శ్రమించి మమ్ములను ఉన్నత స్థాయికి చేర్చిన మీరు భౌతికంగా దూరమై సంవత్సర కాలం గడిచినను మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ....
కీ॥శే॥ పేమిడిముక్కల అంకినీడు గారు
జయప్రకాష్ నగర్, తెనాలి
మరణం: 14-01-2024
భార్య: పేమిడిముక్కల లక్ష్మీబాయి
కుమారుడు - కోడలు
పేమిడిముక్కల వెంకటరమణ - యోగి లక్ష్మి
మనుమరాలు: చంద్రలేఖ
మరియు కుటుంబ సభ్యులు
ప్రథమ వర్ధంతి ది. 02-01-2025వ గురువారం ఉదయం తెనాలి జయప్రకాష్ నగర్‌లోని మా స్వగృహము నందు జరుగును. 98489 59488

SANTOOR
సంతూర్
ముత్యాల ముగ్గుల పోటీ
ఆంధ్రజ్యోతి ABN
అందమైన ముగ్గులు వేయండి.. ఆనందంగా బహుమతులు అందుకోండి. రాష్ట్ర స్థాయిలో విజేతలకు రూ.1,50,000/-లకు పైగా బహుమతులు.
మొదటి బహుమతి రూ.6,000/-
రెండో బహుమతి రూ.4,000/-
మూడో బహుమతి రూ.3,000/-
EVENT SPONCERED BY

గణేష్ యూత్
అంగలకుదురు, తెనాలి
తెనాలిలో ముగ్గుల పోటీ జరిగే కేంద్రం :
శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం
బోస్ రోడ్, తెనాలి
తేది మరియు సమయం : ది. 05-01-2025 ఆదివారం
ఉదయం 9-00 గంటలకు ముగ్గుల పోటీ ప్రారంభమగును.

నిబంధనలు :
◆ మహిళలు మాత్రమే పాల్గొనాలి.
◆ చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
◆ ఎన్ని చుక్కలు, ఎన్ని వరుసలు చెప్పగలిగి ఉండాలి
◆ ముగ్గు రంగులు వగైరా పోటీదారులే తెచ్చుకోవాలి.
◆ ముగ్గు వేయడానికి గరిష్ట సమయం 90 నిమిషాలు
యవ్వనపు చర్మ రహస్యం


గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తెనాలి కేంద్రాలలో జరుగు ముగ్గుల పోటీలలో పాల్గొనదలచిన మహిళలు 99854 03281, 99854 11219 నెంబర్లకు ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు (ఆదివారం మినహా) ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోగలరు.

Fashion Partner
DIGSEL WOMEN'S
సెల్సియా
ట్రెండీ మహిళల అంతర్గత దుస్తులు
selsia TRENDY WOMEN'S
BRA - PANTIES - SLIPS & LEGGINGS
SCAN & BUY
TRADE ENQUIRY : 93445 53675

Gardening Partner
ఎటువంటి పంటలకైనా క్రాఫ్ట్ వారి పెర్‌ఫెక్ట్
ఆకు కూరలు, కూరగాయలు, పళ్ల పంటలు, మిరప, పొగాకు, పసుపు వంటి వాణిజ్యపంటలు, వరి, రాగి మొదలైన పంటలు, మిద్దెతోటలు, పెరటి తోటలకైనా చీడపీడలబారిన పడకుండా, లేదా చీడపీడలతో ఆకు ముడతతో పంట పాడైనా రామబాణం లాంటిది 'పెర్‌ఫెక్ట్'. ఒక్క లీటరు నీటికి కేవలం 2ఎంఎల్ పెర్‌ఫెక్ట్‌ను కలిపి పిచికారి చేయడం ద్వారా చీడపీడలు, ఆకుముడత, మిరపలో నల్లతామర వంటి రోగాలను నివారించి, ప్రారంభోలి మొక్కలు నూతన జవసత్వాలతో ఏపుగా పెరిగి, (7-15 రోజులకొకసారి పిచికారి చేయవలసి ఉంటుంది) కొత్తపూత పిందెలతో అధిక దిగుబడినిస్తుంది.
✔ వృక్ష ఆయుర్వేదం (100%) ఆర్గానిక్ ✔ సేంద్రీయ వ్యవసాయం ✔ రసాయనిక అవశేషాలు లేని పంటల ఉత్పత్తి ✔ 11 వనమూలికల ఔషధ సమ్మేళనం ✔ సమగ్ర సస్య సంరక్షణ
B.Sc. (Agri), B.Sc.(Horti), Agri Business Management, Any Degree చేసినవారికి ఏరియా/ జిల్లాల వారీగా ఉద్యోగావకాశాలు కలవు. ఆకర్షణీయమైన ఆదాయం. ఆసక్తిగలవారు మెయిల్‌ద్వారాగానీ, ఫోన్‌ద్వారా గానీ సంప్రదించండి.
ఈమెయిల్ ID: globalgreenperfekt@gmail.com, వెబ్‌సైట్: www.perfektindia.in, కస్టమర్ కేర్ నంబర్లు: 94482 74211, 73377 74148


గుంటూరు, తెనాలి , నరసరావుపేట, బాపట్ల లలో ముగ్గులపోటీ జరుగు కేంద్రాలు తేది మరియు సమయం వివరములు

గుంటూరు	తెనాలి :	నరసరావుపేట	బాపట్ల :
ఎన్‌టిఆర్ స్టేడియం, బృందావన్ గార్డెన్స్	శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం, బోస్ రోడ్	యస్.యస్.యన్. కళాశాల ప్రాంగణం, పల్నాడు రోడ్	బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వెనుక రోడ్డు, ఫైర్ స్టేషన్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళేరోడ్డు , బాపట్ల
ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 05-01-2025 ఆదివారం ఉదయం 9-00 గంటలకు	ది. 04-01-2025 శనివారం ఉదయం 9-00 గంటలకు	ది. 6-01-2025 సోమవారం ఉదయం 9-00 గంటలకు